ANN తెలుగు

Follow: @ANNTELUGU


25-12-2024

# మహా పత్రిక

బుధవారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 24 పేజీలు-08 వెల-రూ.6

PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM




సెంట్రల్ జపాన్ రైల్వే కంపెనీతో మరియు అమెరికాలోని టెక్సాస్, ఓక్లహామా, అర్కాన్సాస్, లూసియానా, న్యూ మెక్సికో రాష్ట్రాల్లో అతి పెద్ద విద్యుత్ సరఫరా (ఎలక్ట్రిసిటీ ట్రాన్స్ మిషన్) కంపెనీతో రూ.138 కోట్ల ఐటీ సాఫ్ట్ వెర్ డెవలప్ మెంట్ ప్రాజెక్ట్ ఒప్పందాలు కుదుర్చుకొని విచ్చేస్తున్న మా అభిమాన నాయకుడు

## గౌ. శ్రీ కంది శ్రీనివాస రెడ్డి గారికి

## స్వదేశాగమన శుభాకాంక్షలు

కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మిత్రులు మరియు శ్రేయోభిలాషులు

## ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం




మహా పత్రిక



WWW.MAHAADAILY.COM | దేశం-విదేశం | NATIONAL-INTERNATIONAL | బుధవారం, హైదరాబాద్ | 25-12-2024

# రామేశ్వరం తీరంలో కలకలం..


## దుస్తులు మార్చుకునే గదిలో రహస్య కెమెరా గుర్తించిన మహిళ..!



తమిళనాడు రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం రామేశ్వరం ఆలయం వద్ద షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. ఆలయ సందర్శనకు వెళ్లిన ఓ భక్తురాలికి చేదు అనుభవం ఎదురైంది. సముద్రతీరంలో దుస్తులు మార్చుకునే గదిలో రహస్య కెమెరా లభ్యమైంది. ఇది చూసిన సదరు భక్తురాలు ఒక్కసారిగా షాక్‌కు గురైంది. పుదుకోట్టైకి చెందిన మహిళ కుటుంబ సభ్యులతో కలిసి రామేశ్వరం ఆలయ సందర్శనకు వెళ్లింది. ఆలయ ఆచారాల్లో భాగంగా అగ్నితీర్థం వద్ద సముద్రస్నానం ఆచరించింది. అనంతరం దుస్తులు మార్చుకునేందుకు తీరం వద్ద ఓ ప్రైవేటు సంస్థ ఏర్పాటు చేసిన గదిలోకి వెళ్లింది. అక్కడ రహస్యంగా ఉంచిన కెమెరాలను గుర్తించింది. ఈ విషయాన్ని వెంటనే కుటుంబ సభ్యులకు, ఆలయ అధికారుల దృష్టికిక తీసుకెళ్లింది. మహిళ ఫిర్యాదుతో అక్కడికి చేరుకున్న పోలీసులు, ఆలయ అధికారులు గదిలో రహస్యంగా అమర్చిన కెమెరాను స్వాధీనం చేసుకున్నారు. బూత్ నిర్వాహకులు రాజేష్‌ను అక్కడికక్కడే అదుపులోకి తీసుకున్నారు. అనంతరం విచారణ తర్వాత సమీపంలో టీస్టాల్ నడుపుతున్న మీరా మొయిదీన్ అనే వ్యక్తిని కూడా అరెస్ట్ చేశారు. అతడు రాజేష్‌కు సహకరించినట్లు పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనతో భక్తులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

# విజయవంతంగా వందే భారత్ స్లీపర్ ట్రయల్ రన్..









**గ్వాలియర్:** ఎన్నో రోజులుగా ఎదురుచూస్తున్న వందే భారత్ స్లీపర్ రైలు పట్టాలెక్కింది. అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ప్యాసింజర్ ట్రెయిన్‌ను విజయవంతంగా పరీక్షించారు. మధ్యప్రదేశ్‌లోని కజురహో ఉత్తరప్రదేశ్‌లోని మహోబా రైల్వే స్టేషన్ల మధ్య రెండు రోజులపాటు ట్రయల్‌రన్ నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం చైన్నై ఐసీఎఫ్ నుంచి కజురహో చేరిన వందేభారత్ స్లీపర్ రైలు.. శనివారం అక్కడి నుంచి మహోబాకు చేరుకున్నది. మరుసటి రోజు కజురహో నుంచి తిరిగి మహోబాకు వచ్చింది.

ఎస్ఆర్‌డీవో ఆధ్వర్యంలో జరిగిన ఈ ట్రయల్ రన్‌లో రైల్వే టెక్నికల్ టీమ్‌తోపాటు, ఐసీఎఫ్ అధికారులు కూడా పాల్గొన్నారు. ఈసందర్భంగా కజురహోకు వెళ్తున్నసమయంలోగంటకు 115కిలోమీటర్లవేగంతో దూసుకెళ్లిన రైలు.. తిరుగు ప్రయాణంలో 130 కి.మీ. వేగంతో నడిచింది. ఈ సందర్భంగా అధికారులు సాంకేతిక అంశాలను పరిశీలించారు. అయితే వందేభారత్ రైలును గంటకు 160 నుంచి 200 కి.మీ. స్పీడ్‌తో వెళ్లేలా తయారుచేశారు. కాగా ఈ రైలు వచ్చే ఏడాది అందుబాటులోకి తీసుకురావాలని ఇండియన్ రైల్వే భావిస్తున్నది. దీనికోసం పది **రైళ్లను సిద్ధం చేస్తున్నది.**

వందే భారత్ స్లీపర్ రైలుకు చాలానే ప్రత్యేకలున్నాయి. విమానం తరహాలో ప్రయాణికులు ఈ రైలులో సౌకర్యాలుంటాయి. ఈ రైలు ముందు విలాసవంతమైన హోటల్స్ సైతం దిగదుడుపేనని రైల్వే వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ రైలు గంటకు 160 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లనున్నది. వందే భారత్ స్లీపర్ రైలులో ఒకేసారి 823 మంది ప్రయాణికులు ప్రయాణించేందుకు అవకాశం ఉంటుంది. ఇందులో ఒక ఫస్ట్ ఏసీ కోచ్, నాలుగు సెకండ్ ఏసీ, 11 థర్డ్ ఏసీ కోచ్‌లు ఉంటాయి.


**గంటకు 160 కిలోమీటర్ల వేగంతో..**

ఈ రైలు గంటకు 160 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. దాంతో ప్రయాణ సమయం గణనీయంగా తగ్గనున్నది. రైలులో ఫైర్ సేఫ్టీతో పాటు ప్రతి బెర్త్ వద్ద అత్యవసర స్టాప్ బటన్స్ సైతం ఉంటాయి. ప్రయాణికులు సౌకర్యవంతంగా ప్రయాణించేందుకు బెర్తులను మెరుగైన కుషన్‌తో ఏర్పాటు చేశారు. అప్పర్ బెర్తులు ఎక్కేలా మెట్లు ఏర్పాటు చేశారు. దాంతో ప్రయాణికులకు సరికొత్త అనుభవాన్ని అందించనున్నాయి. అలాగే, రైలులో అత్యాధునిక సేవలు అందించనున్నారు. బయో వాక్యూమ్ టాయిలెట్లు, టచ్ ఫ్రీ ఫిట్టింగ్‌లు, షవర్ క్యూబికల్స్, ఆటోమేటిక్ డోర్లు, జీపీఎస్ ఆధారిత డిస్‌ప్లేలు, ఛార్జింగ్ సాకెట్లు వంటి సౌకర్యాలు ఈ మరింత ఆకర్షణీయంగా ఏర్పాటు చేస్తున్నది. రైలులో ఆటోమేటెడ్ డోర్లు ఏర్పాటు చేశారు. టాయిలెట్‌లో ఎలాంటి బయటన్ నొక్కకుండానే నీళ్లు వస్తాయి. ఒక కోచ్ నుంచి మరో కోచ్‌లోకి వెళ్లేందుకు ఆటో మేటిక్ డోర్లు ఏర్పాటు చేశారు. ప్రతి కోచ్‌లో ఎమర్జెన్సీ టాక్ బ్యాక్ యూనిట్ సైతం ఉంటుంది.

**ప్రతి కోచ్‌లో సీసీ కెమెరాలు..**


ప్రతి కోచ్‌లోనూ సీసీ కెమెరాలు ఉంటాయి. చార్జింగ్ పెట్టుకునేందుకు ప్రతి బెర్త్ వద్ద సాకెట్ ఉంటుంది. అలాగే, బెర్త్ వద్ద చిన్న లైట్ సైతం ఉంటుంది. దాంతో ఎవరైనా బుక్‌లు, పేపర్ చదువుకునేందుకు అవకాశం ఉంటుంది. సేఫ్టీ 'కవచ్' సిస్టమ్, బ్లాట్ ప్రూఫ్ బ్యాటరీ, 3 గంటల ఎమర్జెన్సీ బ్యాకప్ ప్రయాణీకుల భద్రతను నిర్ధారిస్తాయని రైల్వేశాఖ పేర్కొంది. అయితే, వందే భారత్ తొలి రైలు ట్రయల్ రన్ మధ్యప్రదేశ్‌లోని ఖజురహోలో జరుగనున్నది తెలుస్తున్నది. రైల్వే డిజైన్ అండ్ స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ పర్యవేక్షణలో ట్రయల్ జరుగనున్నది. రైలు స్థిరత్వం, వైబ్రేషన్, డైనమిక్ పనితీరును ట్రయల్స్‌లో అంచనా వేయనున్నారు.

# 'ఒకే దేశం, ఒకే ఎన్నిక' బిల్లుపై వచ్చే నెల 8న జేపీసీ మీటింగ్




'వన్ నేషన్, వన్ ఎలక్షన్' బిల్లుపై ఏర్పాటైన జాయింట్ పార్లమెంటరీ కమిటీ వచ్చే నెల 8న తొలిసారి సమావేశం కానుంది. కమిటీ ఛైరపర్సన్‌తో పాటు సభ్యులు అంతా ఈ సమావేశానికి హాజరుకానున్నారు. ఈ సమావేవం అజెండాకు సంబంధించిన వివరాలను కేంద్ర న్యాయ శాఖ కమిటీ సభ్యులకు తెలియజేయనుంది. జనవరి 8న ఉదయం 11 గంటలకు సమావేశం మొదలుకానుంది. ఈ విషయాన్ని కమిటీ జాయింట్ సెక్రెటరీ గుండా శ్రీనివాసులు ఒక ప్రకటన ద్వారా మీడియాకు వెల్లడించారు. 129వ రాజ్యాంగ సవరణ బిల్లుపై, కేంద్రపాలిత ప్రాంతాల చట్ట సవరణ బిల్లుపై ఏర్పాటైన జాయింట్ పార్లమెంటరీ కమిటీ వచ్చే జనవరి 9న తొలిసారి సమావేశం కానుందని, సభ్యులందరూ సమావేశానికి హాజరు కావాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# హిమాచల్‌పై మంచు దుప్పటి.. జాతీయ రహదారులు సహా 170 రోడ్లు మూసివేత..!



ప్రముఖ కొండ ప్రాంతమైన హిమాచల్ ప్రదేశ్‌లో భారీగా మంచు కురుస్తోంది. అక్కడ ఉష్ణోగ్రతలు కనిష్ఠ స్థాయికి పడిపోయాయి. గత మూడు రోజులుగా ఎడతెరిపిలేకుండా మంచు వర్షం కురుస్తూనే ఉంది. దీంతో ఎక్కడ చూసినా మంచు దిబ్బలే దర్శనమిస్తున్నాయి. ఇళ్లు, రహదారులు, వాహనాలు, చెట్లపై భారీగా హిమపాతం పడుతోంది. దీంతో ఆయా ప్రాంతాలు కనుచూపు మేర శ్వేత వర్ణం అలుముకున్నాయి.రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతం మనాలీ, రాజధాని సిమ్లా సహా తదితర ప్రాంతాలను మంచు దుప్పటి కప్పేసింది. అక్కడ రోడ్లన్నీ శ్వేతవర్ణాన్ని తలపిస్తున్నాయి. రోడ్లపై భారీగా హిమపాతం పేరుకుపోయింది. దీంతో స్థానిక ప్రజలు, పర్యాటకులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తీవ్రమైన మంచు పరిస్థితుల దృష్ట్యా అధికారులు పలు రహదారులను మూసివేశారు. మూడు జాతీయ రహదారులు సహా 174 రోడ్లను మూసివేసినట్లు అధికారులు మంగళవారం తెలిపారు.

# ప్రధాని మోదీపై అమెరికా సింగర్ పొగడ్తలు..

## క్రిస్మస్ శుభాకాంక్షలు




భారత ప్రధాని నరేంద్రమోదీని ఆఫ్రికాఅమెరికా సింగర్, నటి మేరీ మిల్బన్ మంగళవారం పొగడ్తల్లో ముంచెత్తారు. ఓ కార్యక్రమంలో ప్రధాని మోదీ జీసస్ క్రీస్ట్‌ను పార్థించడాన్ని ఆమె ప్రశంసించారు. మోదీకి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు కూడా తెలియజేశారు. ప్రధాని మోదీ తాజాగా దేశంలోని క్యాథలిక్ చర్చి హెడ్‌క్వార్టర్స్‌లో జరిగిన క్రిస్మస్ వేడుకలకు హాజరయ్యారు. దానిపై సింగర్ మేరీ మిల్బన్ తన అధికారిక ఎక్స్ హ్యాండిల్‌లో స్పందించారు. 'మీకు శుభాకాంక్షలు. జీసస్ క్రీస్ట్ ఒక గొప్ప బహుమతి. ప్రేమకు ఉదాహరణ. ఇండియన్ బిషప్స్ క్రిస్మస్ సెలబ్రేషన్స్‌లో మీరు బహిరంగంగా నా రక్షకుడు క్రీస్తును ప్రార్థించినందుకు కృతజ్ఞతలు. వేడుకల్లో మీ మాటలు నా హృదయాన్ని తాకాయి. భారత్‌లోని సోదర, సోదరీమణులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు' అని మేరీ మిల్బన్ పేర్కొన్నారు. అందుకు ప్రధాని మోదీ స్పందిస్తూ.. క్రీస్తు బోధనలు సమాజానికి ప్రేమ, శాంతి, సోదరభావాన్ని నేర్పాయని రాసుకొచ్చారు. ఆ స్ఫూర్తిని బలోపేతం చేసేందుకు మనందరం కృషి చేయడం చాలా ముఖ్యమని తెలిపారు. కాగా మేరీ మిల్బన్ ప్రధాని మోదీని తొలిసారి 2023 జూన్‌లో అమెరికాలో కలిశారు. మోదీ అమెరికా పర్యటన సందర్భంగా వాషింగ్టన్‌లోని రొనాల్డ్ రీగన్ బిల్డింగ్‌లో మేరీ మిల్బన్ భారత జాతీయ గీతాన్ని ఆలపించారు. జాతీయ గీతం ఆలాపన అనంతరం మిల్బన్ ప్రధాని మోదీ పాదాలను తాకి నమస్కరించారు. ఆయన ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ చర్య ద్వారా ఆమె ప్రపంచ మీడియా దృష్టిని ఆకర్షించారు. ఇటీవల మరో కార్యక్రమంలో కూడా మిల్బన్.. మహిళా సాధికారత కోసం మోదీ చేస్తున్న కృషిని కొనియాడారు.

# మీరు టీ, కాఫీ తాగుతారా..

## అయితే క్యాన్సర్ ముప్పు నుంచి బయటపడ్డట్టే..

### తల, మెడ, గొంతు, నోటి క్యాన్సర్ ముప్పు తగ్గుదల



**న్యూఢిల్లీ :** టీ, కాఫీ సేవనం వల్ల తల, మెడ, గొంతు, నోటి క్యాన్సర్ ముప్పు తగ్గుతుందని తాజా అధ్యయనం వెల్లడించింది. ప్రపంచవ్యాప్తంగా తల, మెడ క్యాన్సర్ ఏడో అతి సాధారణ క్యాన్సర్. అల్ప, మధ్య ఆదాయ దేశాల్లో ఈ క్యాన్సర్ రేట్లు పెరుగుతున్నాయి. కాఫీని సేవించని వారితో పోల్చినపుడు, రోజుకు నాలుగు కప్పుల కన్నా ఎక్కువ కెఫినేటెడ్ కాఫీని తాగేవారికి తల, మెడ క్యాన్సర్ ముప్పు 17 శాతం తక్కువగా ఉంటుందని అధ్యయనం తెలిపింది. నోరు, నాలుక వంటి భాగాలకు క్యాన్సర్ ముప్పు 30%, గొంతు క్యాన్సర్ ముప్పు 22 శాతం తగ్గుతుందని, గొంతు క్రింది భాగంలో క్యాన్సర్ వచ్చే అవకాశం 41 శాతం తగ్గుతుందని వెల్లడించింది. డీకెఫినేటెడ్ కాఫీ కూడా కొంత వరకు సానుకూల ప్రభావం చూపుతుందని గుర్తించింది. టీ తాగడం వల్ల గొంతు కింది భాగంలో క్యాన్సర్ ప్రమాదం 29 శాతం తగ్గుతుంది. రోజూ ఒక కప్పు లేదా అంతకన్నా తక్కువ టీ తాగడం వల్ల తల, మెడ క్యాన్సర్ ముప్పు 9 శాతం వరకు తగ్గుతుంది.

# చండీగఢ్ కార్పోరేషన్ మీటింగ్‌లో రసాభాస..

## కాంగ్రెస్, బీజేపీ కౌన్సిలర్‌ల కొట్లాట



చండీగఢ్ మున్సిపల్ కార్పోరేషన్ మీటింగ్ రసాభాసగా మారింది. కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు కొట్లాడుకున్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇటీవల రాజ్యసభలో బీఆర్ అంబేద్కర్‌ను కించపర్చేలా వ్యాఖ్యలు చేయడాన్ని కాంగ్రెస్, ఆప్ కౌన్సిలర్‌లు తప్పుపట్టారు. ఈ మేరకు అమిత్ షాకు వ్యతిరేకంగా కార్పోరేషన్‌లో ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టి, దానికి ఆమోదముద్ర వేయించుకున్నారు. అమిత్ షా తన పదవికి రాజీనామా చేయాలని కూడా ఆ తీర్మానంలో డిమాండ్ చేశారు. దాంతో ఈ తీర్మానంపై ఓటింగ్‌కు పోల్ ఆఫీసర్‌గా వ్యవహరించిన అనిల్ మాషీ కాంగ్రెస్‌పై విమర్శలు చేశారు. రాహుల్‌గాంధీపై ఉన్న ఇండియా హెరాల్డ్ కేసును ప్రస్తావించారు. అది కార్పోరేషన్‌లో కాంగ్రెస్, బీజేపీల మధ్య గొడవకు దారితీసింది. ఇరు పార్టీల సభ్యులు బాహాబాహీకి దిగారు. కాంగ్రెస్ హయాంలోనే అంబేద్కర్‌కు అవమానం జరిగిందని, భారత ప్రధాని నెహ్రూ హయాంలోనే అంబేద్కర్‌ను అవమానించారని బీజేపీ కౌన్సిలర్‌లు ఆరోపించారు. దాంతో కాంగ్రెస్ కౌన్సిలర్‌లు బీజేపీపై మండిపడ్డారు. రెండు పార్టీల సభ్యులు ఒకరిపై ఒకరు బాహాబాహీగా దిగడంతో గందరగోళం నెలకొంది.

# సూర్యుడికి అతి సమీపంగా పార్కర్ ప్రోబ్..

## చరిత్ర సృష్టించనున్న నాసా స్పేస్‌క్రాఫ్ట్

**న్యూఢిల్లీ:** నాసా ప్రయోగించిన పార్కర్ సోలార్ ప్రోబ్స్పేస్‌క్రాఫ్ట్ ఇప్పుడు చరిత్ర సృష్టించనున్నది. ఆ స్పేస్‌క్రాఫ్ట్ సూర్యుడికి అత్యంత సమీపంగా వెళ్లనున్నది. అతిభయంకరమైన వాతావరణం, రేడియేషన్‌ను తట్టుకుని ఆ వ్యోమనౌక .. సూర్యుడి సమీపానికి వెళ్తున్నది. డిసెంబర్ 24వ తేదీన సూర్యుడి బహ్యావలయమైన కరోనాకు సమీపంగా పార్కర్ ప్రోబ్ వెళ్తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అయితే భగభగ మండే భానుడికి సమీపంగా ఉన్న కారణంగా.. ఆ స్పేస్‌క్రాఫ్ట్ నుంచి కొన్ని రోజుల పాటు సిగ్నల్స్ అందవని తెలిసింది. ఒకవేళ సూర్యుడి అగ్నితాపాన్ని తట్టుకుంటే, ఆ స్పేస్‌క్రాఫ్ట్ డిసెంబర్ 27వ తేదీన మళ్లీ సిగ్నల్స్ పంపిస్తుందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. కరోనా లేయర్‌కు సమీపానికి వెళ్లడం వల్ల సూర్యుడు ఎలా పనిచేస్తాడన్న అధ్యయనాన్ని మరింత లోతుగా విశ్లేషించే అవకాశాలు ఉన్నట్లు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. శతాబ్ధాలుగా సూర్యుడి గురించి ప్రజలు స్టడీ చేశారని, కానీ అతి సమీపం నుంచి ఆ వాతావరణాన్ని ఎవరూ అనుభవించలేదని నాసా శాస్త్రవేత్త డాక్టర్ నికోలా ఫాక్స్ తెలిపారు.

6 లక్షల 92 వేల కిలోమీటర్ల వేగంతో పార్కర్ ప్రోబ్ ప్రయాణిస్తోంది. సూర్యుడి కరోనాకు సమీపంగా వెళ్తున్న సమయంలో.. పార్కర్ ప్రోబ్ మెషిన్ సుమారు 982 డిగ్రీల సెల్సియస్ వేడిని తట్టుకోవాల్సి ఉంటుంది. 2018లో పార్కర్‌ను తొలిసారి ప్రయోగించారు. ఇప్పటికే ఆ స్పేస్‌క్రాఫ్ట్ 21 సార్లు సూర్యుడిని చుట్టేసింది. సుమారు 4.5 ఇంచుల కార్బన్ కంపోజిట్ షీల్డ్ ఉన్న పార్కర్ స్పేస్‌క్రాఫ్ట్.. చాలా వేగంగా కరోనాను తాకి మళ్లీ బయటి వాతావరణంలోకి రానున్నట్లు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. కరోనా చాలా వేడిగా ఉంటుందన్న విషయం తెలిసిందే. కానీ ఎందుకు అక్కడ వాతావరణం అలా ఉందో తెలుసుకునేందుకు ప్రయత్నం చేస్తున్నామని ఖగోళశాస్త్రవేత్త డాక్టర్ జెన్నిఫర్ మిల్లార్డ్ తెలిపారు.

# దుబాయ్‌లో ఎయిర్ కండిషన్డ్ వాక్‌వేలు



**న్యూఢిల్లీ:** ఎడారి నగరం దుబాయ్‌లో ఉక్కపోత నుంచి పాదచారులకు త్వరలోనే ఉపశమనం కలగనుంది. త్వరలోనే ఎయిర్ కండిషన్డ్ నడక మార్గాలు అందుబాటులోకి రాబోతున్నాయి. నగరవ్యాప్తంగా ఈ ఫుట్‌పాత్‌లు ఏర్పాటు కానున్నాయి. 'దుబాయ్ వాక్' పేరుతో చేపడుతున్న ఈ ప్రాజెక్ట్‌లో మొత్తం 6,500 కిలోమీటర్ల పరిధిలో ఈ వాక్‌వేలు అందుబాటులోకి రానున్నాయి. ఇందులో ఏడాది పొడవునా ప్రజలు నడిచేందుకు వీలుగా ఎయిర్ కండిషనింగ్ ఉంటుంది.

# సెకనుకు రెండు బిర్యానీలు ఆర్డర్..!

## 97లక్షలపైగా చికెన్ బిర్యానీలు.. ఆర్డర్ చేసిన హైదరాబాదీలు..!

**అది పార్టీ అయినా.. సందర్భం ఏదైనా అందరికీ మొదట గుర్తుకు వచ్చేది బిర్యానియే. ఈ వంటకం భారతీయులకు ఇష్టమైన ఎంపికగా నిలిచింది. ఈ క్రమంలో ఆన్‌లైఫుడ్ ఫుడ్ డెలివరీ రంగంలోనే బిర్యానీనే టాప్ ప్లేస్‌లో నిలుస్తూ వస్తున్నది. తాజాగా ఇదే విషయాన్ని స్పష్టం చేసింది స్విగ్గి. వరుసగా తొమ్మిదో సంవత్సరం ఆన్‌లైన్ ఆర్డర్లలో బిర్యానీ అగ్రస్థానంలో నిలిచి.. భారతీయులకు ప్రియమైన వంటకంగా నిలిచింది. ఈ ఏడాది జనవరి 1 నుంచి నవంబర్ 22 వరకు 8.3 కోట్ల బిర్యానీలు ఆర్డర్ చేయగా.. ప్రతి నిమిషానికి 158 బిర్యానీలు, సెకనుకు రెండు బిర్యానీలు ఆర్డర్ చేశారు.**



దీని తర్వాత, దోస 2.3 కోట్ల ఆర్డర్‌లతో రెండవ స్థానంలో నిలిచింది. స్విగ్గి 'ఫుడ్ ట్రెండ్ రిపోర్ట్' ప్రకారం.. బిర్యానీ వరుసగా తొమ్మిదవ సంవత్సరం అత్యధికంగా ఆర్డర్లు సాధించింది. 4.9లక్షల చికెన్ బిర్యానీ ఆర్డర్లు వచ్చినట్లుగా పేర్కొంది. ఇందులో హైదరాబాదీలు అత్యధికంగా చికెన్ బిర్యానీని 97 లక్షలకుపైగా ఆర్డర్ చేశారు. ఆ తర్వాత 77 లక్షల ఆర్డర్లతో బెంగళూరు రెండో స్థానంలో, 46 లక్షల ఆర్డర్లతో చెన్నై మూడో స్థానంలో నిలిచాయి. రాత్రి సమయంలో ఎక్కువగా తిన్న ఫుడ్‌లలో చికెన్ బర్గర్ నిలిచింది. రాత్రి 12 నుంచి 2 గంటల మధ్య 18.4లక్షల చికెన్ బర్గర్ ఆర్డర్లు వచ్చాయని స్విగ్గీ రిపోర్ట్ పేర్కొంది.

ఇక మసాలా దోసలో బెంగళూరు ఆదిపత్యాన్ని కొనసాగించింది. బెంగళూరు వాసులు జనవరి ఒకటి నుంచి నవంబర్ 22 మధ్య 25లక్షల దోసెలను ఆర్డర్ చేశారు. ఢిల్లీ, చండీగడ్, కోల్‌కతాలో చోలే, ఆలూ పరాఠా, కచోరీలకు ఎక్కువ ఆర్డర్లు వచ్చాయి. ఇక బెంగళూరుకు చెందిన ఓ స్విగ్గీ యూజర్ ఏకంగా ఏడాదిలో పాస్తా కోసం రూ.49,900 వెచ్చించాడు. దాదాపు 55 ఫెటుక్సిన్ ఆల్ఫ్రెడో, 40 మాక్, చీజ్.. 30 స్పఘెట్టి కోసం ఆర్డర్ పెట్టాడు.

ఈ ఏడాది లంచ్ కోసం కంటే డిన్నర్‌కి 29శాతం ఎక్కువగా 21.5 కోట్లు ఆర్డర్లు వచ్చాయి. 24.8 లక్షల ఆర్డర్‌లతో చికెన్ రోల్ అత్యంత ఇష్టపడే స్నాక్‌గా నిలిచింది. 16.3 లక్షల ఆర్డర్లతో చికెన్ మోమోస్ రెండో స్థానంలో, 13 లక్షల ఆర్డర్లతో పొటాటో ఫ్రైస్ మూడో స్థానంలో నిలిచాయి. నివేదిక ప్రకారం, Swiggy డెలివరీ బాయ్స్ మొత్తం 1.96 బిలియన్ కిలోమీటర్లు ప్రయాణించారు. ఈ లెక్కన కశ్మీర్ నుంచి కన్యా కుమారి వరకు 5.33లక్షల సార్లు ప్రయాణించడంతో సమానమని పేర్కొన్నారు. ముంబయికి చెందిన కపిల్ కుమార్ పాండే అత్యధికంగా 10,703 ఆర్డర్‌లను డెలివరీ చేశారు. కోయంబత్తూరుకు చెందిన కాళీశ్వరి ఎం మహిళ 6,658 ఆర్డర్‌లను డెలివరీ చేసి అగ్రస్థానంలో నిలిచినట్లు నివేదిక పేర్కొంది.

Follow: @ANNTELUGU
ANN తెలుగు
25-12-2024
# మహా పత్రిక
బుధవారం, హైదరాబాద్ సంపుటి- 22 సంచిక- 24 పేజీలు-08 వెల-రూ.6
PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



## భారత బలగాలు మణిపూర్‌లో శాంతిని నెలకొల్పలేవా?

### చైనా దురాక్రమణను అడ్డుకోలేవా?

కేంద్రంపై నిప్పులు చెరిగిన సీఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్:** చైనా దురాక్రమణ, మణిపూర్ అంతర్యుద్ధంపై చర్చ జరగాలని, వాటిని నియంత్రించాలి.. అప్పుడే దేశంలో శాంతి నెలకొల్పబడుతుందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. భారత బలగాలు మణిపూర్‌లో శాంతిని నెలకొల్పలేవా అని కేంద్ర ప్రభుత్వంపై సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు. మన దేశంలో రెండు గిరిజన జాతులు ఎదురుపడుతే అధునాతన ఆయుధాలతో ఊచకోత కోసుకునే పరిస్థితి ఏర్పడిందని అన్నారు.

మిగతా 2లో

టాప్ న్యూస్

## శ్రీతేజ్‌కు ఈటల పరామర్శ

- సీఎం రేవంత్ పై మండిపడ్డ ఎంపీ ఈటల.. రేవతి కుటుంబాన్ని పూర్తిగా ఆదుకోవాలి
- అల్లు అర్జున్‌కు ఈటల రిక్వెస్ట్..



06

## అల్లు అర్జున్ ఎమోషనల్

- వీడియోలు చూసి భావోద్వేగం
- చిక్కడపల్లి ఠాణాలో మూడుగంటలు
- వెంట అల్లు అరవింద్, మామ కంచర్ల



06

## హెచ్‌సీఏ కార్యాలయంపై విజిలెన్స్ దాడులు

- అంతర్జాతీయ క్రికెట్‌లో కాంట్రాక్టులు ఇవ్వడంలో అవకతవకలు
- ఎంపీ చామల ఫిర్యాదుతో రంగంలోకి అధికారులు



06

## బీఆర్ఎస్ పాలనలో 6,121 మంది రైతుల ఆత్మహత్యలు

### ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

- రైతుల గురించి బీఆర్ఎస్ మొసలి కన్నీరు కారుస్తోంది
- గత పాలకులను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు
- రైతు బంధు పేరిట అర్హత లేని వారికి రూ. 25,672 కోట్లు దోచి పెట్టారు



**హైదరాబాద్, మహా :** పదేళ్ల పాలనలో ఓటు బ్యాంకు రాజకీయాలతో రైతులను మోసగించిన బీఆర్ఎస్ నేతలు ఇప్పుడు దొంగ ప్రేమను ఒలకబోస్తున్నారని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతు బంధు పేరిట బీఆర్ఎస్ ప్రభుత్వం


మిగతా 2లో

## దేశాన్ని తీర్చిదిద్దిన రాజనీతిజ్ఞుడు అటల్ జీ



*స్వర్ణ చతుర్భుజి ప్రాజెక్టును ఈనాటికీ చాలా మంది గుర్తు పెట్టుకుంటున్నారు. ఈ ప్రాజెక్టు దేశంలో అనేక ప్రాంతాలను ఒకదానితో మరొక దాన్ని అనుసంధానం చేసింది. ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన వంటి కార్యక్రమాలను అమలుచేయడం ద్వారా స్థానికంగా కూడా సంధానాన్ని పెంపొందింప చేయడానికి వాజ్‌పేయీ ప్రభుత్వం చేసిన కృషి అంతే గుర్తించదగ్గది. ఇదే మాదిరి ఆయన ప్రభుత్వం ఢిల్లీ మెట్రోను ఏర్పాటు చేయడానికి పడ్డ శ్రమ అంతా ఇంతా కాదు. ఇది మెట్రో కనెక్టివిటీకి ఊతాన్నిచ్చింది. ఢిల్లీ మెట్రోకు ఒక ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాల రంగ ప్రాజెక్టు అనే పేరు ప్రఖ్యాతులున్నాయి.*

*- నరేంద్ర మోదీ, భారత ప్రధాని*



ప్రత్యేక వ్యాసం 4లో




# రాజ్యాంగాన్ని బలహీనపరచడమే బీజేపీ లక్ష్యం

### అమిత్ షా వ్యాఖ్యలతో అందరూ బాధపడుతున్నారు

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

రాష్ట్ర వ్యాప్తంగా భారీగా నిరసనలు.. ఖమ్మం ర్యాలీలో పాల్గొన్న భట్టి

హైదరాబాద్ ర్యాలీలో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్

**ఖమ్మం , డిసెంబర్ 24 , మహా:** రాజ్యాంగాన్ని బలహీనపరచాలని బిజెపి భావిస్తుంది. ఈ అంశాన్ని గత ఐదు సంవత్సరాలుగా దేశ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్ని రాష్ట్రాల్లో సమావేశాలు నిర్వహించి వివరిస్తున్నారు.. ఆయన చెప్పిందే నిజం అన్నట్టు తాజాగా పార్లమెంటులో కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ను అవమానపరుస్తూ వ్యాఖ్యలు చేశారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఖమ్మంలో నిర్వహించిన నిరసన ర్యాలీ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి ఉల్లంఘించిన కేంద్ర ప్రభుత్వాన్ని రాష్ట్రపతి రద్దు చేయాలి అని భట్టి విక్రమార్క అన్నారు. భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి అందుకు అనుగుణంగా పాలన అందించనటువంటి ఏ ప్రభుత్వ నైనా ప్రజాస్వామ్యం, రాజ్యాంగం గుర్తించదు అని తెలిపారు.

మిగతా 2లో

## ముఖ్యమంత్రిని కలిసిన దిల్‌రాజు

### సీఎం ఆదేశాలతో కిమ్స్‌కు ఎఫ్‌డీసీ ఛైర్మన్

శ్రీతేజ్‌కు పరామర్శ.. రేవతి కుటుంబానికి భరోసా

పెద్దన్న పాత్ర పోషిస్తా.. నేడో రేపో సీఎం వద్దకు టాలీవుడ్ ప్రముఖులు

సమస్య పరిష్కారం కోసం ప్రయత్నిస్తా




**హైదరాబాద్, మహా :** అటు చిత్ర పరిశ్రమకు, ఇటు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాల్సిన బాధ్యతను రేవంత్ రెడ్డి తనకు ఇచ్చారని తెలంగాణ ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ దిల్ రాజు అన్నారు. అల్లు అర్జున్ అరెస్ట్ నటించిన పుష్ప 2 సినిమా ప్రీమియర్ షో సందర్భంగా ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లోని సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట చోటు చేసుకున్న ఘటనలో తీవ్రంగా గాయపడ్డ తొమ్మిదేళ్ల బాలుడు శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిలో ఎలాంటి మార్పు లేకపోగా, శ్రీతేజ్‌ను ప్రముఖ నిర్మాత, తెలంగాణ ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్ రాజు మంగళవారం పరామర్శించారు. తండ్రి భాస్కర్‌తో మాట్లాడారు. డాక్టర్లను కలిశారు. వారితో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

మిగతా 2లో

### వారధిగా ఉంటా..

అటు చిత్ర పరిశ్రమకు, ఇటు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూసుకోవాల్సిన బాధ్యతను రేవంత్ రెడ్డి తనకు ఇచ్చారని, చర్చలు- సంప్రదింపులతో పరిష్కారాన్ని కనుగొంటామని దిల్ రాజు అన్నారు. ఆ కుటుంబ బాధ్యతను తీసుకుంటున్నానని, శ్రీతేజ్ త్వరగా రికవరీ అవుతారని పేర్కొన్నారు. భాస్కర్‌ను చిత్ర పరిశ్రమలోకి తీసుకొచ్చి, అతనికి శాశ్వత ఉద్యోగాన్ని కల్పించాలని భావిస్తున్నట్లు దిల్ రాజు వెల్లడించారు. ఇదే విషయాన్ని రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లానని దిల్ రాజు అన్నారు. చిత్ర పరిశ్రమను ప్రభుత్వం దూరం పెట్టిందని చెబుతున్నారని, ఇందులో వాస్తవం లేదని దిల్ రాజు పేర్కొన్నారు. ఫిల్మ్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వం అన్ని రకాలుగా ఇండస్ట్రీకి అండగా నిలబడుతుందని హామీ ఇచ్చారు.

### బంగారం ధరలు

| | |
|---|---|
| 24 క్యారెట్ | 77,350 |
| 22 క్యారెట్ | 70,900 |
| సిల్వర్ (కేజీ) | 91,400 |

### స్టాక్ మార్కెట్

| | |
|---|---|
| సెన్సెక్స్ | 78,472.87 |
| నిఫ్టీ | 23,727.65 |

### ఈరోజు గుడ్డు ధరలు

| | 1 పీస్ | ట్రే |
|---|---|---|
| ఎన్ఈసీసీ గుడ్డు ధర | 5.8 | 174 |
| హోల్ సేల్ గుడ్డు ధర | 5.8 | 174 |
| రిటైల్ గుడ్డు ధర | 6.15 | 184.44 |

### ఈరోజు చికెన్ ధరలు

| | చికెన్ | స్కిన్ లెస్ | బోన్ లెస్ |
|---|---|---|---|
| 1 కేజీ రిటైల్ ధర | 160 | 200 | 210 |
| హోల్ సేల్ ధర | 180 | 220 | 230 |

## కొత్త ఏడాదిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం షురూ

### 33 జిల్లాలకు ప్రాజెక్ట్ డైరెక్టర్ల నియామకం

ఇందిరమ్మ యాప్ ద్వారా ఇప్పటికే 32 లక్షల దరఖాస్తుల పరిశీలన

ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నెంబర్, వెబ్‌సైట్

రెవెన్యూ, హౌసింగ్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, మహా :** దేశంలో ఏ రాష్ట్రంలో జరగని విధంగా తెలంగాణలో వచ్చే నాలుగేళ్ళలో 20 లక్షల ఇండ్లను నిర్మిస్తామని రెవెన్యూ, హౌసింగ్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వెల్లడించారు. రాష్ట్రంలో గృహనిర్మాణాలకు సంబంధించి మంగళవారం ఆయన హియాయత్‌నగర్‌లోని హౌసింగ్ కార్పోరేషన్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష అనంతరం మీడియాతో మాట్లాడుతూ,

మిగతా 2లో







## భూభారతికి, ధరణికి తేడా ఏంటి

### మళ్లీ భూములన్నీ సర్వే చేస్తారా?

కొత్త చట్టంలో 19 సెక్షన్లు

వివరాలు 5లో

## పోడు, పడావు భూములకు రైతుబంధు ఎందుకు?

- గత పాలకుల నిర్లక్ష్యంతో రెన్యువల్ కాక రైతులు ఇబ్బందులు పడ్డారు
- సాగయ్యే భూములకు రైతు భరోసా కల్పిస్తాం
- రాష్ట్ర వ్యాప్తంగా రూ.21వేల కోట్ల రుణమాఫీ చేసినం
- ములుగు జిల్లా అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం
- ములుగులో పర్యటించిన మంత్రి సీతక్క

05



## కేసీఆర్, హరీశ్‌రావులకు హైకోర్టులో ఊరట


05



EDITORIAL ఎడిటోరియల్

# దేశాన్ని తీర్చిదిద్దిన రాజనీతిజ్ఞుడు అటల్ జీ

**దేశాన్ని 21వ శతాబ్దంలోకి నడిపిన మహనీయునిగా అటల్ జీకి మన దేశ ప్రజలు ఎన్నటికీ రుణపడి ఉంటారు. ఆయన 1998లో ప్రధానిగా పదవీప్రమాణం స్వీకరించిన తరుణంలో... మన దేశం రాజకీయ అస్థిరత్వంతో కొట్టుమిట్టాడుతోంది. దాదాపు తొమ్మిదేళ్లలో నాలుగుసార్లు లోక్‌సభకు ఎన్నికలు జరగడాన్ని మనం చూశాం. దేశ ప్రజానీకం సహనాన్ని కోల్పోతూ, ఈ ప్రభుత్వాలు వాటి బాధ్యతను సమర్థంగా నెరవేర్చగలుగుతాయా? అనే అనుమానంలో పడిపోయారు. ఈ స్థితిని అటల్ జీ మార్చివేసి స్థిరమైన, ప్రభావవంతమైన పాలనను అందించారు.**



డిసెంబర్ 25. ఈరోజు మనందరికీ చాలా ప్రత్యేకమైన రోజు. దేశ ప్రజలు ప్రియతమ మాజీ ప్రధాని శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయీ జీ శత జయంతిని జరుపుకొంటున్న వేళ ఇది. ఆయన ఎంతో మందికి ప్రేరణను ఇస్తూ ఒక రాజనీతి కోవిదునిగా సమున్నత స్థానంలో నిలిచారు. దేశాన్ని 21వ శతాబ్దంలోకి నడిపిన మహనీయునిగా అటల్ జీకి మన దేశ ప్రజలు ఎన్నటికీ రుణపడి ఉంటారు. ఆయన 1998లో ప్రధానిగా పదవీప్రమాణం స్వీకరించిన తరుణంలో... మన దేశం రాజకీయ అస్థిరత్వంతో కొట్టుమిట్టాడుతోంది. దాదాపు తొమ్మిదేళ్లలో నాలుగుసార్లు లోక్‌సభకు ఎన్నికలు జరగడాన్ని మనం చూశాం. దేశ ప్రజానీకం సహనాన్ని కోల్పోతూ, ఈ ప్రభుత్వాలు వాటి బాధ్యతను సమర్థంగా నెరవేర్చగలుగుతాయా? అనే అనుమానంలో పడిపోయారు. ఈ స్థితిని అటల్ జీ మార్చివేసి స్థిరమైన, ప్రభావవంతమైన పాలనను అందించారు. ఒక సామాన్య కుటుంబం నుంచి వచ్చిన ఆయన సామాన్య పౌరుల కష్టాలు అర్థం చేసుకున్నారు. ప్రభుత్వానికి దక్షత ఉంటే ఎంతటి పరివర్తనను తీసుకురావచ్చో ఆయన చేతల్లో చూపించారు.

> **ఆయన రాజకీయ ప్రయాణంలో అడుగడుగునా రాజనీతిజ్ఞత కనిపిస్తుంది. గుప్పెడు మంది ఎంపీలున్న పార్టీకి చెందిన వ్యక్తి అయినప్పటికీ ఆయన మాటలు ఆ సమయంలో శక్తిమంతమైన కాంగ్రెస్ పార్టీని గడగడలాడించేవి. ప్రధానమంత్రిగా తనదైన శైలిలో విపక్షాల విమర్శలను తిప్పికొట్టేవారు.**

అటల్ జీ నాయకత్వం ఎన్నో రంగాల్లో చాలా కాలంపాటు గణనీయ ప్రభావాన్ని చూపించింది. ఆయన పదవీ కాలంలో సమాచార సాంకేతిక విజ్ఞానం (ఐటీ), టెలికం, కమ్యూనికేషన్స్ రంగాల్లో గొప్ప పురోగతి చోటుచేసుకొంది. యువశక్తి అత్యంత చైతన్యవంతంగా ఉన్న భారత్ వంటి ఒక దేశానికి ఇది చాలా ముఖ్యం. అటల్ జీ నాయకత్వంలో ఏర్పాటైన ఎన్‌డీఏ ప్రభుత్వం టెక్నాలజీని సామాన్య పౌరులకు అందుబాటులోకి తేవడానికి చాలా శ్రద్ధ తీసుకుంది. అదే సమయంలో భారత్‌లో సంధాన సదుపాయాల కల్పన విషయంలోనూ ముందుచూపు కనిపించింది. స్వర్ణ చతుర్భుజి ప్రాజెక్టును ఈనాటికీ చాలా మంది గుర్తు పెట్టుకుంటున్నారు. ఈ ప్రాజెక్టు దేశంలో అనేక ప్రాంతాలను ఒకదానితో మరొక దాన్ని అనుసంధానం చేసింది. ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన వంటి కార్యక్రమాలను అమలుచేయడం ద్వారా స్థానికంగా కూడా సంధానాన్ని పెంపొందింప చేయడానికి వాజ్‌పేయీ ప్రభుత్వం చేసిన కృషి అంతే గుర్తించదగ్గది. ఇదే మాదిరి ఆయన ప్రభుత్వం ఢిల్లీ మెట్రోను ఏర్పాటు చేయడానికి పడ్డ శ్రమ అంతా ఇంతా కాదు. ఇది మెట్రో కనెక్టివిటీకి ఊతాన్నిచ్చింది. ఢిల్లీ మెట్రోకు ఒక ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాల రంగ ప్రాజెక్టు అనే పేరు ప్రఖ్యాతులున్నాయి. వాజ్‌పేయీ ప్రభుత్వం ఆర్థిక వృద్ధిని పెంచడమొక్కటే కాక, దూరదూరాల్లో ఉన్న ప్రాంతాలను చేరువచేసి ఏకత, సమగ్రత వర్ధిల్లేటట్టు చూసింది.

సామాజిక రంగం విషయానికి వస్తే, సర్వ శిక్షా అభియాన్ వంటి కార్యక్రమం దేశవ్యాప్తంగా ప్రజలకు, ముఖ్యంగా పేదలకూ, సమాజం లో ఆదరణకు నోచుకోకుండా ఉండిపోయిన వర్గాలవారికీ ఆధునిక విద్యను అందుబాటులోకి తేగలిగే ఒక భారతదేశాన్ని ఆవిష్కరించాలని అటల్ జీ కన్న కలను గురించి ప్రధానంగా చెబుతుంది. అలాగే, ఆశ్రిత పక్షపాతం, దశాబ్దాల పాటు ఎదుగూబొదుగూ లేని ఆర్థిక ఆలోచనావిధానాలతో సాగిన దేశంలో.. ఆర్థిక పురోగతికి బాటవేసి, అనేక ఆర్థిక సంస్కరణలను ప్రవేశ పెట్టేందుకు ఆయన ఆధ్వర్యంలోని ప్రభుత్వం చొరవ తీసుకుంది.

వాజ్‌పేయీ గారి అద్భుత నాయకత్వానికో చక్కటి ఉదాహరణ 1998 వేసవిలో జరిగిన ఒక సంఘటనే తార్కాణం. ఆయన ప్రభుత్వం మే 11న పదవీ బాధ్యతలు చేపట్టింది. వెనువెంటనే పోఖ్రాన్‌లో అణు పరీక్షలను నిర్వహించింది, 'ఆపరేషన్ శక్తి' పేరిట ఈ పరీక్షలు ప్రసిద్ధమయ్యాయి. ఈ పరీక్షలు భారత్ శాస్త్రవేత్తల శక్తిని నిరూపించాయి. భారత్ ఈ రకమైన పరీక్షలను నిర్వహించడమా..? అని ప్రపంచం విస్తుపోయింది. ప్రపంచ దేశాలు వాటి ఆగ్రహాన్ని చాలా స్పష్టంగా వ్యక్తం చేశాయి. ఆ సమయంలో ఏ సామాన్య నేత అయినా ఒత్తిడికి తలొగ్గేవారు. కానీ, అటల్ జీ భిన్నమైన వ్యక్తి. అప్పుడు జరిగిందేమిటి? భారత్ దృఢంగా నిలబడటమే కాక, మరో రెండు రోజుల తరువాత అంటే మే 13న రెండో దఫా పరీక్షలు నిర్వహించింది. 11వ తేదీనాటి పరీక్షలు విజ్ఞానశాస్త్ర నైపుణ్యాన్ని చాటితే, 13వ తేదీన నిర్వహించిన పరీక్షలు సిసలైన నాయకత్వం అంటే ఏమిటో రుజువుచేశాయి. బెదిరింపులకో, ఒత్తిడికో లొంగిపోయే రోజులు గతించిపోయాయని ప్రపంచానికి ఆయన ఒక సందేశాన్ని పంపారు. అప్పటి వాజ్‌పేయీ జీ నాయకత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం అంతర్జాతీయ ఆంక్షల్ని ఎదుర్కొంటూనే గట్టిగా నిలబడింది. భారత్ తన సార్వభౌమత్వాన్ని పరిరక్షించుకొనే హక్కును నిలబెట్టుకొంటూ, ఏక కాలంలో ప్రపంచ శాంతిని అత్యంత బలంగా సమర్థించే దేశంగా కూడా నిలిచింది.

భారత ప్రజాస్వామ్య వ్యవస్థను, దాన్ని బలోపేతం చేయాల్సిన అవసరాన్ని అటల్‌జీ అర్థం చేసుకున్నారు. దేశ రాజకీయాల్లో సంకీర్ణాలను పునర్నిర్వచించిన ఎన్‌డీయేకు అటల్‌జీ నాయకత్వం వహించారు. అందరినీ ఒక్క చోట చేర్చి అభివృద్ధి, జాతీయ ప్రగతి, ప్రాంతీయ ఆకాంక్షలను నెరవేర్చే శక్తిగా ఎన్డీయేను తయారుచేశారు. ఆయన రాజకీయ ప్రయాణంలో అడుగడుగునా రాజనీతిజ్ఞత కనిపిస్తుంది. గుప్పెడు మంది ఎంపీలున్న పార్టీకి చెందిన వ్యక్తి అయినప్పటికీ ఆయన మాటలు ఆ సమయంలో శక్తిమంతమైన కాంగ్రెస్ పార్టీని గడగడలాడించేవి. ప్రధానమంత్రిగా తనదైన శైలిలో విపక్షాల విమర్శలను తిప్పికొట్టేవారు. ఎక్కువ కాలం ప్రతిపక్షంలోనే ఉన్నప్పటికీ, తనను ద్రోహిగా ముద్ర వేసే స్థాయికి కాంగ్రెస్ పార్టీ దిగజారినప్పటికీ ఎవరిపైనా ఆయన ద్వేషం పెంచుకోలేదు.

అధికారం కోసం ఏనాడూ ఆయన అవకాశవాద రాజకీయాలకు పాల్పడలేదు. 1996లో ప్రతికూల పరిస్థితుల్లో సైతం ఆయన రాజీనామా చేయడానికి మొగ్గు చూపారే తప్ప ఎలాంటి నీచ రాజకీయాలకు, బేరసారాలకు పాల్పడలేదు.. 1999 లో కేవలం ఒకే ఒక్క ఓటు తేడాతో ఆయన ప్రభుత్వం కూలిపోయింది. ఆ సమయంలో జరిగిన అనైతిక రాజకీయాలను సవాలు చేయమని చాలా మంది చెప్పినప్పటికీ ఆయన మాత్రం న్యాయబద్ధంగానే ముందుకు వెళ్లాలని నిర్ణయించుకున్నారు. చివరకు అద్భుతమైన ప్రజాతీర్పుతో తిరిగి అధికారాన్ని చేపట్టారు. రాజ్యాంగాన్ని పరిరక్షించే విషయంలో అటల్‌జీ ఉన్నత స్థానంలోనే ఉంటారు. డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదానం ఆయన్ను తీవ్రంగా ప్రభావితం చేసింది. కొన్నేళ్ల తర్వాత జరిగిన ఎమర్జెన్సీ వ్యతిరేక ఉద్యమంలో ఆయన ప్రధాన భూమిక పోషించారు. ఆత్యయిక పరిస్థితి తర్వాత, 1977 ఎన్నికలకు ముందు తాను స్థాపించిన (జన్ సంఘ్) పార్టీని జనతా పార్టీలో విలీనం చేసేందుకు ఆయన అంగీకరించారు. ఇది ఆయనతో పాటు ఇతరులను సైతం బాధించిన నిర్ణయమని నేను భావిస్తున్నాను. కానీ రాజ్యాంగాన్ని పరిరక్షించడమే ఆయనకు ప్రధానం. భారతీయ సంస్కృతితో అటల్‌జీ ఎంతగా మమేకమయ్యారో కూడా గమనించాల్సిందే. భారత విదేశీ వ్యవహారాల మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ఆయన, ఐక్యరాజ్య సమితిలో హిందీలో ప్రసంగించిన తొలి భారతీయ నేతగా నిలిచారు. భారతీయ వారసత్వం, గుర్తింపు పట్ల ఆయన ఎంత గర్వంగా ఉండేవారో అంతర్జాతీయ వేదికపై చెరగని ముద్ర వేసిన ఈ ఒక్క ఉదాహరణ చాలు. అటల్‌జీ వ్యక్తిత్వం అయస్కాంతం లాంటిది. ఆయన జీవితం సాహిత్యం, అభివ్యక్తి పట్ల ప్రేమతో నిండిపోయింది. ఆయన ఓ గొప్ప రచయిత, కవి. స్ఫూర్తి నింపేందుకు, ఆలోచనలను రేకెత్తించేందుకు, ఓదార్పును అందించేందుకు తన మాటలను ఉపయోగించేవారు. ఆయన అంతర్మథనానికి, దేశం పట్ల ఉన్న ఆకాంక్షలకు ఆయన కవిత్వం అద్దం పడుతుంది. వయసుతో నిమిత్తం లేకుండా ప్రజలందరినీ ఉత్తేజపరుస్తూనే ఉంటుంది.

> **అటల్ జీ నాయకత్వం ఎన్నో రంగాల్లో చాలా కాలంపాటు గణనీయ ప్రభావాన్ని చూపించింది. ఆయన పదవీ కాలంలో సమాచార సాంకేతిక విజ్ఞానం (ఐటీ), టెలికం, కమ్యూనికేషన్స్ రంగాల్లో గొప్ప పురోగతి చోటుచేసుకొంది. యువశక్తి అత్యంత చైతన్యవంతంగా ఉన్న భారత్ వంటి ఒక దేశానికి ఇది చాలా ముఖ్యం. అటల్ జీ నాయకత్వంలో ఏర్పాటైన ఎన్‌డీఏ ప్రభుత్వం టెక్నాలజీని సామాన్య పౌరులకు అందుబాటులోకి తేవడానికి చాలా శ్రద్ధ తీసుకుంది.**

> **అటల్‌జీ వ్యక్తిత్వం అయస్కాంతం లాంటిది. ఆయన జీవితం సాహిత్యం, అభివ్యక్తి పట్ల ప్రేమతో నిండిపోయింది. ఆయన ఓ గొప్ప రచయిత, కవి. స్ఫూర్తి నింపేందుకు, ఆలోచనలను రేకెత్తించేందుకు, ఓదార్పును అందించేందుకు తన మాటలను ఉపయోగించేవారు. ఆయన అంతర్మథనానికి, దేశం పట్ల ఉన్న ఆకాంక్షలకు ఆయన కవిత్వం అద్దం పడుతుంది. వయసుతో నిమిత్తం లేకుండా ప్రజలందరినీ ఉత్తేజపరుస్తూనే ఉంటుంది.**



> **అటల్‌జీ నుంచి నేర్చుకొనే, సంభాషించే అవకాశం దక్కడం నాలాంటి ఎంతో మంది భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు ఓ గొప్ప వరం. బీజేపీకి ఆయన అందించిన సేవలు వెలకట్టలేనివి. ఆ రోజుల్లో కాంగ్రెస్ ఆధిపత్యానికి ప్రత్యామ్నాయంగా నిలిచిన ఒక దీటైన వ్యక్తి వాజపేయిజీ. పార్టీ తొలినాళ్ళ నుంచి ఎటువంటి సవాళ్లు ఎదురైనప్పటికీ శ్రీ ఎల్‌కే అడ్వాణీ, డా. మురళీ మనోహర్ జోషి లాంటి దిగ్గజాలతో కలసి వాటిని సమర్థంగా ఎదుర్కొంటూ పార్టీని విజయపథంలో నడిపించారు.**

అటల్‌జీ నుంచి నేర్చుకొనే, సంభాషించే అవకాశం దక్కడం నాలాంటి ఎంతో మంది భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు ఓ గొప్ప వరం. బీజేపీకి ఆయన అందించిన సేవలు వెలకట్టలేనివి. ఆ రోజుల్లో కాంగ్రెస్ ఆధిపత్యానికి ప్రత్యామ్నాయంగా నిలిచిన ఒక దీటైన వ్యక్తి వాజపేయిజీ. పార్టీ తొలినాళ్ళ నుంచి ఎటువంటి సవాళ్లు ఎదురైనప్పటికీ శ్రీ ఎల్‌కే అడ్వాణీ, డా. మురళీ మనోహర్ జోషి లాంటి దిగ్గజాలతో కలసి వాటిని సమర్థంగా ఎదుర్కొంటూ పార్టీని విజయపథంలో నడిపించారు. సిద్ధాంతం, అధికారం మధ్య ఒకదాన్ని ఎంచుకోవాల్సిన సందర్భాలు ఎదురైతే ఆయన మొదటిదానినే ఎంచుకొనేవారు. కాంగ్రెస్ చూపిస్తున్న ప్రపంచాన్ని కాకుండా, మరో దృక్కోణంలో ప్రపంచాన్ని చూడటం సాధ్యమేనని ఆయన దేశాన్ని ఒప్పించగలిగారు. అటల్ జీ శత జయంతి వేళ ఆయన ఆశయాలను, ఆకాంక్షలను నెరవేర్చేందుకు మనల్ని మనం పునరంకితం చేసుకోవాలి. ఆయన అనుసరించిన సుపరిపాలన, ఐక్యత, ప్రగతి అనే నియమాలను ప్రతిబింబించే భారత్‌ను నిర్మించడానికి మనం కృషి చేద్దాం. మన దేశ సామర్థ్యంపై అటల్ జీకి ఉన్న అచంచలమైన విశ్వాసం ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని, కష్టపడి పనిచేసేలా మనల్ని ప్రేరేపిస్తుంది.



-నరేంద్ర మోదీ, భారత ప్రధాని

> **స్వర్ణ చతుర్భుజి ప్రాజెక్టును ఈనాటికీ చాలా మంది గుర్తు పెట్టుకుంటున్నారు. ఈ ప్రాజెక్టు దేశంలో అనేక ప్రాంతాలను ఒకదానితో మరొక దాన్ని అనుసంధానం చేసింది. ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన వంటి కార్యక్రమాలను అమలుచేయడం ద్వారా స్థానికంగా కూడా సంధానాన్ని పెంపొందింప చేయడానికి వాజ్‌పేయీ ప్రభుత్వం చేసిన కృషి అంతే గుర్తించదగ్గది. ఇదే మాదిరి ఆయన ప్రభుత్వం ఢిల్లీ మెట్రోను ఏర్పాటు చేయడానికి పడ్డ శ్రమ అంతా ఇంతా కాదు. ఇది మెట్రో కనెక్టివిటీకి ఊతాన్నిచ్చింది. ఢిల్లీ మెట్రోకు ఒక ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాల రంగ ప్రాజెక్టు అనే పేరు ప్రఖ్యాతులున్నాయి.**

## రచనలకు ఆహ్వానం

ప్రతీరోజు ప్రచురితమయ్యే ఎడిట్ పేజీకి దేశ, రాష్ట్ర రాజకీయాలు, అంతర్జాతీయ పరిణామాలు, ప్రభుత్వాల తీరుతెన్నులు, వివిధ రంగాలపై విశ్లేషణలు, వ్యాసాలు, తాజా అంశాలపై అభిప్రాయాలు పంపండి.

మీ రచనలు పంపాల్సిన చిరునామా:
editor@mahaadaily.com | whatsapp- 7436939999

## విశ్వాసం, సంతోషం, సద్భావనకు చిహ్నం.. క్రిస్మస్

**మహా:** నేడు క్రిస్మస్ పండుగ. క్రైస్తవులకు ఇది ఎంతో ప్రాముఖ్యమైన పండుగ. యేసు క్రీస్తు పుట్టిన పర్వదినాన్ని పురస్కరించుకుని క్రిస్మస్ వేడుకలను జరుపుకుంటారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా చర్చిలకు రంగురంగు కలర్లు వేస్తారు. రంగురంగుల వెలుగులు జిమ్మేలా లైట్లను ఏర్పాటు చేస్తారు. దీంతో చర్చిలు కనువిందుగా చేస్తాయి. ఉదయాన్నే నూతన దుస్తులను ధరించి చర్చికి వెళ్తారు. చర్చిల్లో ప్రార్థనలు చేస్తూ యేసుక్రీస్తును ఆరాదిస్తారు. యేసుక్రీస్తు బోధనలు, ఆయన చూపిన ప్రేమ, మానవజాతి కోసం యేసు చేసిన త్యాగాలను స్మరించుకుంటారు. అనంతరం పాడుతూ యేసు గొప్పతనం గురించి చెబుతారు. ఆ తరువాత ఒకరికొకరు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటారు. అదేవిధంగా ఇతర మతస్తులు కూడా క్రిస్టియన్స్ కు శుభాకాంక్షలు తెలుపుతుంటారు. క్రిస్మస్ వేడుకల్లో పాల్గొంటారు. ఇలా ఎంతో ఉత్సాహంగా ఈ క్రిస్మ వేడుకలను నిర్వహిస్తారు. ఈ వేడుకలు ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా కొనసాగుతాయి. నెల రోజుల ముందు నుంచే ఈ సెలబ్రేషన్స్ ను నిర్వహిస్తుంటారు. క్రిస్మస్ అనేది విశ్వాసం, సంతోషం, సద్భావనకు చిహ్నమని చెబుతారు. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో అత్యంత ప్రత్యేకంగా క్రిస్మస్ వేడుకలను నిర్వహిస్తుంటారు. అందులో ముఖ్యంగా మెదక్ చర్చి. ఈ చర్చికి ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉంది. ప్రతి ఏటా ఇక్కడికి క్రిస్టియన్స్ భారీగా తరలివచ్చి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. పెద్ద ఎత్తున ఇక్కడ ఏర్పాట్లు చేస్తారు. ప్రముఖులు కూడా మెదక్ చర్చిని సందర్శిస్తుంటారు. దీంతో మెదక్ చర్చి కోలాహలంగా కనిపిస్తుంది. ఇక్కడ ఎటు చూసినా జనాల సందడే కనిపిస్తుంది.

### డిసెంబర్ 25నే ఎందుకు నిర్వహిస్తారంటే..?

క్రైస్తవుల మతగ్రంథం ప్రకారం.. మరియా అనే మరియా అనే కన్యకు యేసుక్రీస్తు డిసెంబర్ 24 అర్ధరాత్రి పశువుల పాకలో జన్మిస్తాడు. ఆ సమయంలో గొర్రెల కాపరులకు పెద్ద శబ్దం చేస్తూ ఆకాశంలో ఓ వెలుగు వెళ్తుంది. దీంతో వారు భయపడిపోతుంటారు. వెంటనే ఓ సందేశం వినిపిస్తుంది. 'భయపడకండి.. నేను గాబ్రియేల్ అనే దేవదూతను. మీకొక శుభవార్త చెప్పేందుకు వచ్చాను. మరియకు యేసుక్రీస్తు జన్మించాడు. ఆ ప్రభువు పసికందుగా గుడ్డల్లో చుట్టి, పశువుల తొట్టిలో ఉంటాడని, ఆయనే ఈ లోక రక్షకుడు' అని పేర్కొని ఆ వెలుగు మాయమైతుంది. వెంటనే ఈ వాళ్లంతా అక్కడికి ఆ పశువుల పాకకు చేరుకుని ఆ బాలుడిని చూసి సంతోషిస్తారు. ఆరోజు నుంచి ప్రతి సంవత్సరం ఇదే రోజున ప్రపంచ వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలను నిర్వహిస్తారని చెబుతారు.



## రాజ్యాంగాన్ని బలహీనపరచడమే
# బీజేపీ లక్ష్యం




(మొదటిపేజీ తరువాయి)

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా నేడు అన్ని జిల్లాల్లో నిరసన ర్యాలీలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా భారతదేశ అతిపెద్ద ప్రజాస్వామ్యంగా దేశంగా మన గ లుగుతుంది అంటే అందుకు రాజ్యాంగం దానిని అందించిన బాబాసాహెబ్ అంబేద్కర్ కృషి కారణమని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఆ మేధావి కృషిని గుర్తించి అందరూ నివాళులు అర్పిస్తున్నాయని తెలిపారు. భారత రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ పార్లమెంటులో పది సార్లు అంబేద్కర్.. అంబేద్కర్ అని కేంద్ర హోమ్ శాఖ మంత్రి అవమానపరిచారని.. ఆయన వ్యాఖ్యల తో రాజ్యాంగం, ప్రజాస్వామ్య పై ప్రేమ ఉన్నవాళ్లంతా బాధపడుతున్నారని అన్నారు.రాజ్యాంగం అంటే ఏ కొద్దిమంది దళితులో, పేదవారు, బలహీనవర్గాలు, గిరిజనులకు సంబంధించినది కాదని ఈ దేశంలో పుట్టిన ప్రతి పౌరునికి సంబంధించిందని అన్నారు. ఈ దేశంలో పుట్టిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిన ఘనత రాజ్యాంగానిది, దానిని రూపొందించిన డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ దని తెలిపారు. దేశ జనాభాలో సగం ఉన్న మహిళలకు ఆస్తిలో వాటాహక్కు, ఈ దేశ సంపద వనరులపై దేశ ప్రజలకు హక్కు, సమానంగా పంచబడాలన్న పిలుపు, ఎవరికి ఇష్టమైన మతాన్ని వారు ఆచరించి పూజలు చేసుకునే హక్కు భారత రాజ్యాంగం ద్వారానే సంక్రమించాయని తెలిపారు. ఇంత గొప్ప రాజ్యాంగానికి విరుద్ధంగా.. దానిని రూపొందించిన మహనీయుడు అంబేద్కర్ను అవమానపరిచేలా వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రాజీనామా కోరడం మనందరి నైతిక హక్కు అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, జిల్లా అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ సిఏ కార్యాలయం పై విజిలెన్స్ దాడులు
### ఎంపీ చామలకిరణ్ ఫిర్యాదుతో రంగంలోకి అధికారులు




**హైదరాబాద్, మహా:** భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పిర్యాదు తో హెచ్ సిఏ కార్యాలయం పై విజిలెన్స్ దాడులు జరిగాయి. సెప్టెంబర్ 18,2024 న హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్లో జరిగిన అక్రమాలపై విజిలెన్స్ కు ఎంపి చామల ఫిర్యాదుచేయగా, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ అధికారులు సోమవారం హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సిఏ)పై దాడులు నిర్వహించినట్లు సమాచారం. అక్రమ టెండర్ల ఆరోపణలపై దర్యాప్తు చేయడానికి అన్ని రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. అంతర్జాతీయ క్రికెట్‌లో రవాణా మరియు క్యాటరింగ్ కాంట్రాక్టులు ఇవ్వడంలో కొందరు హెచ్‌సిఏ సభ్యులు అవకతవకలకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చాయి. హెచ్ సిఏ ఆరోపణల పై పూర్తి స్థాయిలో విచారణ చేస్తున్నట్లు తెలుస్తోంది.

## ముఖ్యమంత్రిని కలిసిన దిల్‌రాజు

(మొదటిపేజీ తరువాయి)

హెల్త్ రిపోర్టుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య వివరాలు, అందుతున్న వైద్య చికిత్స గురించి ఆరా తీశారు. మొన్నటి వరకు దిల్ రాజు అమెరికా పర్యటనలో ఉన్నారు. ఆయన నిర్మించిన గేమ్ ఛేంజర్ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా అమెరికాలో నిర్వహించిన ఈవెంట్‌లో హీరో రామ్ చరణ్, దర్శకుడు శంకర్, ఇతర టెక్నీషియన్లతో కలిసి పాల్గొన్నారు. సోమవారం రాత్రి హైదరాబాద్‌కు తిరిగివచ్చారు. శ్రీతేజ్ ను పరామర్శించిన అనంతరం ఆస్పత్రి ద్ద తనను కలిసిన మీడియా ప్రతినిధులతో మాట్లాడిన దిల్ రాజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అపాయింట్‌మెంట్ అడిగామని, ఒకట్రెండు రోజుల్లో ఆయనను కలుస్తామని అన్నారు. చిత్ర పరిశ్రమ తరఫున పెద్దలందరూ కలిసి వెళ్తామని చెప్పారు. అనంతరం అల్లు అర్జున్‌ను కూడా కలుస్తానని మధ్యేమార్గాన్ని కనుగొంటామని పేర్కొన్నారు. ప్రస్తుతం శ్రీతేజ్ తండ్రి భాస్కర్‌ను ఎలా ఆదుకోవాలనే విషయాన్ని పరిష్కరించాల్సి ఉందని, అన్ని విధాలుగా ఆదుకుంటామని, తానే దగ్గరుండి దీన్ని లీడ్ చేస్తానని చెప్పారు. బాధితుడి కుటుంబాన్ని ఆదుకోవడానికే అధిక ప్రాధాన్యత ఇస్తామని, రేవంత్ రెడ్డి సైతం ఇదే విషయాన్ని తనతో చెప్పారని దిల్ రాజు వివరించారు. టాలీవుడ్ మొత్తం భాస్కర్‌కు అండగా ఉంటుందన్నారు.



## కేసీఆర్, హరీశ్‌రావులకు
# హైకోర్టులో ఊరట

**హైదరాబాద్, మహా:** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావుకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటుకు గురవడంపై దాఖలైన పిటిషన్‌పై భూపాలపల్లి జిల్లా కోర్టు ఇచ్చిన నోటీసులను న్యాయస్థానం సస్పెండ్ చేసింది. అలాగే ఫిర్యాదుదారుడికి కోర్టు నోటీసులు జారీ చేశారు. తదుపరి విచారణను వచ్చే నెల 7వ తేదీకి హైకోర్టు వాయిదా వేసింది. కాగా.. మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటుపై కేసీఆర్, హరీశ్‌రావులకు భూపాలపల్లి జిల్లా కోర్టు నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజ్ కుంగుబాటుపై రాజలింగం అనే వ్యక్తి భూపాలపల్లి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. పిటిషన్‌ను విచారించిన భూపాల్లి కోర్టు.. కేసీఆర్‌తో పాటు అప్పటి నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్‌రావు, అలాగే బీఆర్ఎస్ హయాంలో పనిచేసిన నీటిపారుదల శాఖ అధికారులకు జూలై 10న నోటీసులు జారీ చేసింది. సెప్టెంబర్ 5న కోర్టుకు హాజరుకావాలంటూ కేసీఆర్, హరీష్ రావులను భూపాలపల్లి కోర్టు ఆదేశించింది. అయితే భూపాలపల్లి కోర్టు ఇచ్చిన ఆదేశాలపై కేసీఆర్, హరీష్‌రావులు హైకోర్టును ఆశ్రయించారు. మేడిగడ్డ నిర్మాణంలో అవినీతి జరిగిందంటూ భూపాలపల్లి కోర్టు ఇచ్చిన నోటీసులను కొట్టివేయాలంటూ హైకోర్టు ధర్మాసనాన్ని కోరారు. ఈ మేరకు హైకోర్టులో క్వాష్ పిటిషన్ ను దాఖలు చేశారు. కేసీఆర్, హరీశ్‌రావు వేసిన పిటిషన్‌పై మంగళవారం హైకోర్టు విచారణ జరిపింది. భూపాలపల్లి జిల్లా కోర్టు ఇచ్చిన నోటీసులను సస్పెండ్ చేయడంతో పాటు ఫిర్యాదుదారుడికి నోటీసులు జారీ చేశారు. అనంతరం తదుపరి విచారణను వాయిదా వేసింది.

# భూభారతికి, ధరణికి తేడా ఏంటి?
## మళ్లీ భూములన్నీ సర్వే చేస్తారా?.. కొత్త చట్టంలో 19 సెక్షన్లు

(మొదటిపేజీ తరువాయి)

మేం అధికారంలోకి వచ్చాక ధరణిని తీసుకెళ్లి బంగాళాఖాతంలో కలిపేస్తామంటూ పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో పదేపదే ప్రకటనలు చేశారు రేవంత్ రెడ్డి. అన్నట్లుగానే ధరణి స్థానంలో తెలంగాణ ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకువచ్చింది. కొత్త చట్టంలో ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపించామని ప్రభుత్వం చెబుతుండగా ధరణి రద్దుతో భూముల మోసాలు పెరుగుతాయని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. అయితే, చట్టం చేసినంత మాత్రాన సమస్యలన్నీ పరిష్కారం కావని, దాని నియమ నిబంధనలు బహిర్గతం అయితేనే ఏదైనా తెలుస్తుందని మాజీ జాయింట్ కలెక్టర్ సురేశ్ పొద్దార్ అభిప్రాయపడ్డారు. ఇంతకీ కొత్తగా వచ్చిన చట్టం ఏ చెబుతోంది, ధరణికి, భూభారతికి ఉన్న ప్రధాన తేడాలు ఏమిటి ఒకసారి చూద్దాం.

### గత 50 ఏళ్లలో మూడో చట్టం

తొలుత 1971లో రికార్డ్ ఆఫ్ రైట్స్(ఆర్ఓఆర్) రైట్స్ ఇన్ ల్యాండ్ అండ్ పట్టాదార్ పాసుబుక్ యాక్ట్ వచ్చింది. 1989లో పూర్తి స్థాయి నిబంధనలను అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చింది. అప్పట్నుంచి అదే చట్టం అమల్లో ఉంది. 2020 నవంబరు 2న ధరణి చట్టం (ఆర్ఓఆర్) ను అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చింది. అప్పటి వరకు రిజిస్ట్రేషన్ల శాఖ ద్వారా భూముల రిజిస్ట్రేషన్లు జరిగేవి. ఆ తర్వాత రెవెన్యూ రికార్డులు (పహాణి) లో దరఖాస్తు చేసుకుంటే మ్యూటేషన్ (యాజమాన్య హక్కుల మార్పిడి) చేసేవారు. దీన్ని రద్దు చేసి తహసీల్దార్లకే రిజిస్ట్రేషన్ బాధ్యతలు అప్పగించారు. ప్రభుత్వ భూములు ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడం, భూ రికార్డులు తారుమారు చేయడం, భూమి యాజమాన్య హక్కులపై వివాదాలు, పేద రైతుల దరఖాస్తులతో ఇబ్బందులు ఇలా ఒకటి కాదు, రెండు కాదు, గత ప్రభుత్వం తీసుకు వచ్చిన ధరణి పోర్టల్‌ను ఎన్నో వివాదాలు చుట్టుముట్టాయి. ధరణి స్థానంలో ప్రస్తుత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిందే రికార్డ్ ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్ యాక్ట్ 2024. దీన్నే భూభారతిగా పిలుస్తున్నారు.

### కొత్త చట్టంలో ఏమున్నాయంటే..

కొత్త ఆర్ఓఆర్ చట్టంలో మొత్తం 19 సెక్షన్లు ఉన్నాయి. ఈ చట్టం విధి విధానాలు ఖరారు చేసేందుకు 2024 జనవరిలో ఐదుగురు సభ్యులతో కమిటీ వేసింది తెలంగాణ ప్రభుత్వం. 18 రాష్ట్రాల్లో కమిటీ అధ్యయనం చేసి చట్టం తయారు చేసినట్టు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. భూభారతి బిల్లును ఇటీవల తెలంగాణ అసెంబ్లీ ఆమోదించింది. మూడు నెలల్లో మార్గదర్శకాలు విడుదల కానున్నాయని మంత్రి చెప్పారు. ''22, 23 సార్లు డ్రాఫ్టులు మారుస్తూ చట్టాన్ని రూపొందించాం. సామాన్య ప్రజలకు ఇబ్బంది కలగకుండా చట్టాన్ని తీసుకురావాలని భావించాం. అందుకే ఆలస్యం అయ్యింది. ఆర్వోఆర్ 2020ను పూర్తిగా రద్దు చేసి కొత్తగా భూభారతి చట్టం తీసుకువచ్చాం.'' అని చెప్పారు పొంగులేటి శ్రీనివాసరెడ్డి.




### భూభారతిపై అభ్యంతరాలేమిటి..?

చట్టాన్ని తీసుకువచ్చినట్టుగా ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో అధ్యయనం సరిగా జరగలేదని ప్రతిపక్షం అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ''పహాణీలు రాయడం మొదలుపెడితే మళ్లీ పాత వ్యవస్థ వస్తుంది. భూముల రికార్డులు సరిగా చేయడంతో రేట్లు బాగా పెరిగాయి. ధరణి రద్దుతో రైతులు తీవ్రంగా నష్టపోతారు. ధరణి వచ్చాక భూ మోసాలు తగ్గాయి. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువస్తున్న చట్టంతో మళ్లీ పెరిగే అవకాశం ఉంది.'' అని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. ''ట్రిబ్యునల్లో ఎవరెవరు ఉంటారనే విషయంపై స్పష్టత లేదు. భూభారతి చట్టంలో ఆర్ఓఆర్ సంబంధించిన అంశాలే ఎక్కువగా కనిపిస్తున్నాయే తప్ప ప్రొహిబిషన్ భూముల జాబితాపై స్పష్టత లేదు. ధరణిలోని 16 రకాల సమస్యలకు పరిష్కారం చూపిస్తామని చెబుతున్నారు గానీ ఏ విధంగా చూపుతారనేది చెప్పడం లేదని సురేష్ పొద్దార్ చెప్పారు.

### భూభారతి చట్టంలో ఏ మార్పులున్నాయి?

ధరణితో పోల్చితే భూభారతి చట్టంలో మార్పులు చేసినా తహసీల్దార్లకే రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ చేసే అధికారాలు యధావిధిగా ఉంచింది. క్లియర్ టైటిల్ ఉంటే ఏకకాల రిజిస్ట్రేషన్‌మ్యూటేషన్ చేస్తారు. ధరణిలో 33 మాడ్యూళ్లు ఉండేవి. ఇప్పుడు వాటి స్థానంలో 6 మాడ్యూళ్లు (దరఖాస్తుల విధానాలు) తీసుకు వచ్చారు. గతంలో ఒక మాడ్యుల్ బదులు మరో మాడ్యుల్ లో దరఖాస్తు చేసుకుంటే ప్రతిసారి రైతులు రూ. 1200 కట్టాల్సి వచ్చేది. ఇప్పుడు ఆ అవసరం ఉండదని ప్రభుత్వం చెబుతోంది. అయితే, తెలంగాణలో వివిధ రకాల భూములు ఉండటంతో ఆ మాడ్యుళ్లు ఎంత వరకు సరిపోతాయనే దానిపై రెవెన్యూ నిపుణులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. భూముల దరఖాస్తు స్థితిగతులు తెలుసుకునేందుకు ఎస్ఎంఎస్ వ్యవస్థ అందుబాటులోకి రానుంది. వ్యవసాయ భూముల పూర్తి సమాచారం నమోదు చేస్తారు. ధరణి రాక మునుపు భూ యజమాని పేరు, ఖాతా నంబరు, సర్వే నంబరు, అనుభవదారు లేదా పట్టాదారు పేరు, భూమి స్వరూపం, విస్తీర్ణం.. ఇలా 32 కాలమ్స్ తో పహాణి నిర్వహించేవారు. ఇప్పుడు 11 కాలమ్స్‌తో పహాణీ తిరిగి తీసుకువస్తోంది ప్రభుత్వం.

తహసీల్దారు స్థాయిలో భూ సమస్య పరిష్కారం కాకపోతే, ఆపై ఆర్డీవో, అక్కణ్నుంచి కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకునే వీలుంటుంది. కలెక్టర్ దగ్గర కూడా న్యాయం జరగలేదనుకుంటే, ఆ ఉత్తర్వులపై 30 రోజుల్లో భూ పరిపాలన ట్రిబ్యునల్‌కు వెళ్లే వీలుంటుంది. న్యాయపరమైన చిక్కుల కోసం ల్యాండ్ ట్రిబ్యునల్స్‌ను ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. భూ పరిపాలన ట్రిబ్యునల్ ఏర్పాటు చేయనుంది. రైతులకు ఉచితంగా న్యాయ సలహాలు ఇచ్చేందుకు మండల స్థాయిలో వలంటీర్ వ్యవస్థ రానుంది. 2018లో జరిగిన భూమి ఫైళ్ల ప్రక్షాళనలో సమస్యలు గుర్తించిన లేదా పార్ట్‌బి కింద ఉన్న 18.26లక్షల ఎకరాల స్వరూపంతో సంబంధం లేకుండా భూములకు హక్కుల జారీ చేస్తారు. 2014, జూన్ 2కు ముందు జరిగిన సాదా బైనామాలకు కొనుగోళ్ల క్రమబద్ధీకరణ చేస్తారు. ఆర్ఓఆర్ చట్టం సెక్షన్ 6 (1) ప్రకారం ఆర్డీవో స్థాయిలో విచారణ చేసి క్రమబద్ధీకరిస్తారు. ఏళ్ల తరబడి నివాస స్థలాలపై హక్కులు లేని గ్రామకంఠం భూములకు పాసు పుస్తకాలు జారీ చేస్తామని ప్రభుత్వం చెబుతోంది.

వీలునామా లేని ఆస్తుల విషయంలో యాజమాన్య హక్కులు ఏకకాల రిజిస్ట్రేషన్‌మ్యూటేషన్ రద్దు చేసింది. ఇక నుంచి మ్యూటేషన్ చేయాలంటే వారసులందరూ కలిసి సంయుక్త వివరణ ఇవ్వాలి. అప్పుడు కుటుంబంలోని అందరికీ తహసీల్దారు నోటీసులు జారీ చేసి విచారణ చేస్తారు. ఆ తర్వాతే మ్యూటేషన్ పూర్తి చేస్తారు. మోసపూరితంగా పట్టాదారు పాస్ పుస్తకం తయారు చేస్తే దాన్ని రద్దు చేసే అధికారం జిల్లా కలెక్టర్‌కు ఉంటుంది. ధరణిలో ఈ అవకాశం ఉండేది కాదు. తహసీల్దార్‌ను విధుల నుంచి తొలగించడం లేదా దానిపై క్రిమినల్ చర్యలు తీసుకునేందుకు కలెక్టర్‌కు కొత్త చట్టం అధికారం కల్పిస్తోంది.

### భూములకు ప్రత్యేక గుర్తింపు సంఖ్య

భూభారతి చట్టంలో ప్రధానంగా ప్రస్తావించిన అంశం భూధార్. భారత పౌరులకు ఆధార్ ఎలా ఉందో.. అదే తరహాలో భూములకు భూధార్ తీసుకువస్తామని కొత్త చట్టంలో ప్రభుత్వం ప్రకటించింది. ఇదే విషయం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టులోనూ ఉంది. ప్రతి భూకమతానికి ప్రత్యేక కార్డు, సంఖ్య జారీ చేస్తారు. అయితే, భూముల సర్వే జరగకుండా భూధార్ కార్డు జారీ చేస్తే యాజమాన్య హక్కులపై వివాదం తలెత్తే అవకాశం ఉందని రెవెన్యూ నిపుణులు చెబుతున్నారు. అయితే ప్రస్తుత రికార్డుల ప్రకారం తాత్కాలిక, పూర్తి స్థాయి సర్వే తర్వాత శాశ్వతంగా భూధార్ కార్డులు ఇస్తామని ప్రభుత్వం చెబుతోంది. దీని ప్రకారం మరోసారి తెలంగాణలో వివిధ దశల్లో భూముల సర్వే జరిగే వీలుందని రెవెన్యూ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ విషయంపై సురేశ్ పొద్దార్ మాట్లాడుతూ, ''భూధార్ ఇస్తామని ప్రభుత్వం చెబుతోంది. కాకపోతే ఇది క్షేత్రస్థాయిలో ఏ విధంగా అమలు చేస్తారనే విషయంపై సందిగ్ధత ఉందన్నారు. రాష్ట్రంలో చాలావరకు పట్టాభూములకు బై నంబర్లు ఉంటాయి. అవి వందల సంఖ్యలో ఉంటాయి. వాటన్నింటిని గుర్తించాలంటే సమగ్ర భూ సర్వే చేయాలి. అలా చేయడానికి లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తే వీలుందన్నారు. ప్రతి భూమికి మ్యాప్ పెడతామని చెబుతున్నారంటూ అది కూడా ప్రాక్టికల్‌గా సాధ్యమవుతుందా అనేది అనుమానమేనని చెప్పారు. భూధార్ అమలు చేస్తే కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు వస్తాయని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్టుగా ఉందని ఆయన చెప్పారు. మొత్తం భూభారతి చట్టం పరిశీలిస్తే 1971లో వచ్చిన చట్టం, దానికి అనుబంధంగా 1989లో తీసుకువచ్చిన నిబంధనలను సాంకేతికతంగా అప్‌డేట్ చేస్తే సరిపోయేదని, కొత్తగా చట్టం చేయాల్సిన అవసరం ఉండేది కాదని అభిప్రాయపడ్డారు సురేశ్ పొద్దార్.

## కొత్త ఏడాదిలో ఇందిరమ్మ ఇండ్ల
# నిర్మాణం షురూ




(మొదటిపేజీ తరువాయి)

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పర్యవేక్షించేందుకు 33 జిల్లాలకు 33 మంది ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ స్థాయి కలిగిన ప్రాజెక్ట్ డైరెక్టర్లను నియమించామని, ఏటా నాలుగున్నర లక్షల చొప్పున వచ్చే నాలుగేళ్లలో 20 లక్షలకు తక్కువ కాకుండా అత్యంత నిరుపేదలకు ఇండ్లు నిర్మిస్తామన్నారు. ఈ నెల 23 తేదీ నాటికి సుమారు 32 లక్షల దరఖాస్తులను పరిశీలించడం జరిగిందని, రోజుకు నాలుగున్నర నుంచి ఐదున్నర లక్షల దరఖాస్తులను పరిశీలిస్తున్నామని, జనవరి మొదటి వారంలో ఇందిరమ్మ ఇండ్లకోసం వచ్చిన 80 లక్షల దరఖాస్తుల పరిశీలన పూర్తవుతుందని, ఆ తర్వాత లబ్ధిదారుల ఎంపిక పూర్తిచేసి సంక్రాంతి నాటికి ఇండ్ల నిర్మాణాన్ని ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. హౌసింగ్ కార్పొరేషన్ ను బలోపేతం చేస్తున్నామని గత ప్రభుత్వం ఈ విభాగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. వివిధ విభాగాలలో పనిచేస్తున్న 95 శాతం కార్పొరేషన్ ఉద్యోగులను వెనక్కి తీసుకురావడం జరిగిందని, ఈ ఏడాది నాలుగన్నర లక్షల ఇండ్ల నిర్మాణమే కాకుండా 20 లక్షల ఇండ్లు నిర్మించడానికి అవసరమైన యంత్రాంగాన్ని సమకూర్చుకుంటున్నామని చతెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నిరంతర ప్రక్రియ. చిన్నచిన్న తప్పులు కూడా జరగకుండా అవినీతికి ఆస్కారం లేకుండా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందన్నారు. మొదటి విడతలో వికలాంగులు, వితంతువులు వంటి వారికి అవకాశం ఇస్తాం. కేంద్ర ప్రభుత్వం తన నిబంధనల మేరకు కొంతమందిని తిరస్కరించినా రాష్ట్ర ప్రభుత్వం తరపున వారికి ఇండ్లు ఇస్తామని, కేంద్రం విధించే నిబంధనలను ఆమోదిస్తూ కేంద్ర నిధులను తీసుకుంటామన్నారు. ఈ విషయంలో మేం ఎటువంటి బేషజాలకు పోయేదిలేదని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగులేకున్నా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం విషయంలో తగ్గేదిలేదన్నారు. తల తాకట్టుపెట్టి అయినా ఇండ్లు నిర్మిస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రత్యేక విధివిధానాలను ప్రకటిస్తామని, వారంరోజుల్లోగా ప్రత్యేక ఫిర్యాదుల విభాగాన్ని ఏర్పాటు చేస్తామని, ప్రత్యేక వెబ్‌సైట్, టోల్ ఫ్రీ నెంబర్లు కూడా ఏర్పాటు చేయమనున్నామన్నారు. రాష్ట్రంలోని ఏ మారుమూల తండా, లేదా గ్రామం నుంచైనా ఫిర్యాదు చేస్తే తక్షణం స్పందించి చర్యలు తీసుకుంటామని, ఫిర్యాదుదారునికి తిరిగి వివరాలు అందిస్తామని చెప్పారు. ఇప్పటికే గ్రామాల వారిగా రెవెన్యూ అధికారుల నియామకానికి నిర్ణయించామని, త్వరలోనే 1200 వరకు సర్వేయర్లను నియమిస్తామని వెల్లడించారు. రేషన్‌కార్డులతో సంబంధం లేకుండా సొంత స్థలం ఉన్నవారికి తొలుత ప్రాధాన్యత ఇస్తామని, గ్రామాల వారిగా ఇందిరమ్మ కమిటీలు లబ్ధిదారులను ఎంపికచేస్తాయని చెప్పారు. ఈ ప్రక్రియలో ఏ అధికారి తప్పుచేసినా గట్టిచర్యలుంటాని, గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన ఇండ్లను కూడా నిర్మిస్తామన్నారు. హైదరాబాద్ నలువైపులా వందేసి ఎకరాలను సమీకరించి హౌసింగ్ బోర్డు ఆధ్వర్యాన ఇండ్ల నిర్మాణం చేపడతామని మంత్రి పొంగులేటి తెలిపారు.




## పోడు, పడావు భూములకు
# రైతుబంధు ఎందుకు?

**ములుగు, మహా:** తెలంగాణ రాష్ట్రంలో రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, రాష్ట్ర వ్యాప్తంగా రూ. 21వేల కోట్ల రుణమాఫీ చేపట్టిందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమశాఖా మంత్రి దనసరి అనసూయ (సీతక్క) స్పష్టం చేశారు. పోడు, పడావు భూములకు రైతుబంధు ఇవ్వాలని గగ్గోలు పెడుతున్నారని, సాగుచేసుకునే భూములకు పట్టాలు లేకపోవడంతో కొందరు రైతులకు లబ్ధి చేకూరలేదన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలో సాగులో ఉండే ప్రతీ ఎకరానికి రైతు భరోసా కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. మంగళవారం ములుగు జిల్లా ఏటూరునాగారం, కన్నాయిగూడెం, మంగపేట మండలాల్లో సుడిగాలి పర్యటన చేసిన మంత్రి సీతక్క జిల్లా ఎస్పీ శబరీష్, అదనపు కలెక్టర్ సిహెచ్.మహేందర్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలిసి రూ.17.98కోట్లతో చేపట్టనున్న రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జిల్లాలో ప్రతీ గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, రైతును రాజును చేయడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన ఉద్దేశ్యమని పేర్కొన్నారు. మహిళలకు పెద్దపీట వేయడంతోపాటు ఆర్థికంగా, సామాజికంగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. మండల కేంద్రాలకు అనుసంధానం చేస్తూ నూతన రోడ్లను ఏర్పాటు చేస్తున్నామని, ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలల భవనాల నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. రూ. 2 లక్షల వరకు రైతుల రుణాలను మాఫీ చేశారని, రానున్న రోజులలో రైతు బంధు అందించడంతోపాటు భూమిలేని నిరుపేద రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు అందజేయడానికి ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 52 వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించగా ములుగు జిల్లాలో 187మంది ఉపాధ్యాయులుగా, 40మంది పోలీస్ కానిస్టేబుల్ గా ఎంపికయ్యారని అన్నారు.

గత పాలకులు చేసిన అప్పుల కారణంగా నేటి ప్రజా ప్రభుత్వం ప్రతి గంటకు మూడు కోట్ల రూపాయలు చెల్లించాల్సిన పరిస్థితి వచ్చిందని, అయినప్పటికీ అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతూనే సంక్షేమ ఫలాలను అర్హులకు అందిస్తున్నామని అన్నారు. ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి రూ. 5 లక్షలతో ఇందిరమ్మ ఇండ్లను నిర్మించేందుకు సర్వే కొనసాగుతున్నదన్నారు. అనతరం మంగపేట మండలం కేంద్రంలో ఆర్ అండ్ బీ రోడ్డు నుంచి పాత బ్రాహ్మణపల్లి వరకు రూ. 90 లక్షలతో, బ్రాహ్మణపల్లి క్రాస్ రోడ్డు నుంచి తిమ్మాపూర్ వయా దోమెడ వరకు రూ. 4 కోట్లతో, పీఆర్ రోడ్డు నుంచి నిమ్మగూడెం వరకు రూ. 1.80 కోట్లతో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా కన్నాయిగడెంలో 27మంది, ఏటూరునాగారంలో 43మంది కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో ఆర్డీఓ వెంకటేష్, పంచాయితీ రాజ్ ఈఈ అజయ్ కుమార్, తహసిల్దార్ రవీందర్, ఎంపీడీవో అనిత, ఎఫ్డీవో రమేష్, డీఎస్పీ రవీందర్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మహా పత్రిక
WWW.MAHAADAILY.COM
బుధవారం, హైదరాబాద్ | 25-12-2024
ANN తెలుగు

# బంపర్ బోనస్

## రూ.10,903 కోట్ల విలువ చేసే ధాన్యం కొనుగోళ్లు

### సన్న వడ్లకు రూ. 939 కోట్ల బోనస్ చెల్లింపు

### సన్నాలతో 3.36 లక్షల మంది రైతులకు లబ్ధి



**హైదరాబాద్, మహా :** సన్న రకాల వరి సాగు రైతుల పంట పండించింది. ఖరీఫ్ సీజన్ కు సంబంధించి ప్రభుత్వం ఇప్పటికే రూ.10,149 కోట్ల ధాన్యం కొనుగోళ్లు చేసింది. ఇచ్చిన మాట ప్రకారం ప్రజా ప్రభుత్వం ఈసారి సన్న వడ్లకు రూ.500 బోనస్ చెల్లించింది. సన్న రకాల వరి సాగును ప్రోత్సహించటంతో పాటు బోనస్ చెల్లింపు రైతులకు అదనంగా లబ్ధి చేకూర్చింది. రాష్ట్రంలో దాదాపు 3.36 లక్షల మంది రైతులు ఈ సారి సన్న వడ్ల బోనస్ అందుకున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటి వరకు 18.78 లక్షల మెట్రిక్ టన్నుల సన్న వడ్లను ప్రభుత్వం కొనుగోలు చేసింది. వీటికి అదనంగా ఇచ్చే బోనస్ ప్రకారం రూ. 939 కోట్ల బోనస్ చెల్లించాల్సి ఉండగా ఇప్పటికే రూ.591 కోట్లు చెలింపులు చేసింది. రాష్ట్రంలో ఇప్పటి వరకు 47.01 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసింది. అందులో 28.23 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు రకం, 18.78 లక్షల మెట్రిక్ టన్నులు సన్న రకం ధాన్యం ఉంది. గత ఏడాది 2023 ఖరీఫ్ సీజన్ లో 41.20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, ఈ ఏడాది అంతకంటే 6 లక్షల మెట్రిక్ టన్నులు ఎక్కువ ధాన్యం కొనుగోలు చేసింది రాష్ట్ర ప్రభుత్వం. మొత్తం ఇప్పటివరకు రూ.10903 కోట్ల విలువైన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసింది. అందులో రూ.10,149 కోట్ల చెల్లింపులు చేసింది. మొత్తం 8.84 లక్షల మంది రైతుల నుంచి ఈసారి ధాన్యం సేకరించింది. రాష్ట్రవ్యాప్తంగా ఈసారి 8318 కేంద్రాల్లో కొనుగోళ్లు చేపట్టింది. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఈసారి సివిల్ సప్లైస్ విభాగం పక్కాగా ఏర్పాట్లు చేసింది. ఈదురు గాలులు, అకాల వర్షాలకు కూడా రైతులు నష్టపోకుండా తగిన జాగ్రత్తలు చేపట్టడం విశేషం. కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యం సేకరణలో కామారెడ్డి, నిజామాబాద్, మెదక్, జగిత్యాల, పెద్దపల్లి, సిద్ధిపేట జిల్లాలు ముందు వరుసలో ఉన్నాయి.

# సినీ పరిశ్రమను బోనులో నెలబెట్టే ప్రయత్నం

**సీఎం రేవంత్ పై మండిపడ్డ ఎంపీ ఈటల.. రేవతి కుటుంబాన్ని పూర్తిగా ఆదుకోవాలి**

**అల్లు అర్జున్‌కు ఈటల రిక్వెస్ట్.. శ్రీతేజ్ ను పరామర్శించిన మల్కాజిగిరి ఎంపీ.. కుంభమేళాలో జరిగితే ఇలానే చేస్తారా .... ?**

**హైదరాబాద్, మహా :** రాజకీయ నాయకులు, సినీ హీరోలు, క్రికెట్ ప్లేయర్స్‌కు భారీగా ఫాలోయింగ్ ఉంటుందని, వారు ఎక్కడికి వెళ్లినా భారీగా జనం వస్తారు కాబట్టి సెలబ్రిటీల పర్యటన ఉన్నప్పుడు ముందస్తు ఏర్పాట్లు అవసరం అని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. సంధ్య తియేటర్ ఘటన విషయంలో పోలీసులు, థియేటర్ యాజమాన్యం చెప్పేదానిలో పొంతన లేదని అన్నారు. పోలీసులకు ముందే సమాచారం ఇచ్చాం అని థియేటర్ యాజమాన్యం అంటుంటే.. పోలీసులు మాత్రం తాము అనుమతి ఇవ్వలేదని చెబుతున్నారని అన్నారు. ఏది ఏమైనా, ఎవరి నిర్లక్ష్యమైనా ఒక నిండు ప్రాణం పోవడం బాధాకరమని.. వారి కుమారుడు ఇప్పుడు ప్రాణాల కోసం ఆస్పత్రిలో కొట్టుమిట్టాడుతున్నాడని చెప్పారు. కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రేత్జను బీజేపీ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డితో కలిసి పరామర్శించిన ఈటల శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిపై డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. అదే సమయంలో అక్కడే ఉన్న శ్రీతేజ్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బయటికి వచ్చి మీడియాతో మాట్లాడిన ఈటల రాజేందర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. సినిమా ఇండస్ట్రీ మొత్తాన్ని బోనులో నిలబెట్టే ప్రయత్నం సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా హీరో అల్లు అర్జున్‌కు ఈటల రాజేందర్ ఒక విన్నపం చేశారు. రేవతి కుటుంబాన్ని సంపూర్ణంగా ఆదుకోవాలని అల్లు అర్జున్‌ను కోరుతున్నట్లు ఈటల చెప్పారు. శ్రీతేజ్ వైద్య ఖర్చులు కూడా భరించాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటన అందరికీ ఒక గుణపాఠం కావాలని ఈటల అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పొలిటికల్, సినిమా, క్రికెట్ స్టార్స్ మరింత బాధ్యతాయుతంగా ఉండాల్సిన అవసరం ఉందని సూచించారు. మరోవైపు ఈ ఘటనను ఆసరాగా చేసుకుని ప్రభుత్వ పెద్దలు, మరీ ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి కావాలని చేస్తున్నట్లు ఉందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు.

ఇలాంటి సంఘటనలు జరగాలని, కావాలని ఎవరూ కోరుకోరని పేర్కొన్న ఈటల మళ్లీ ఇలాంటివి జరగకుండా చర్యలు చేపట్టాలి తప్ప కావాలని వారిని





పిలిపించి పోలీస్ స్టేషన్‌లో కూర్చోబెట్టడం మంచిది కాదన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా మల్కాజ్‌గిరి నియోజకవర్గానికి వచ్చినప్పుడు ఒక పాత బిల్డింగ్ మీదికి చాలా మంది ఎక్కగా ఆరోజు ఆ ఇల్లు కూలి ఏదైనా జరిగితే దానికి ప్రధానిని బాధ్యుల్ని చేసేవారా అని ఈటల ప్రశ్నించారు. కుంభమేళాలో కూడా తొక్కిసలాటలు జరుగుతాయని అధికారం ఉంది కదా అని ప్రభుత్వాలు ఏది పడితే అది చేయడం కరెక్ట్ కాదని పేర్కొన్నారు. ఇలాంటి ధోరణిని ప్రజలు సహించరని దీన్ని రాజకీయం చేయకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు.

# పదేళ్ళలో పాలనలో 6,121 మంది రైతుల ఆత్మహత్యలు

(మొదటిపేజీ తరువాయి)

చేసిన తప్పులను 'రైతు భరోసా' పథకం కోసం సరిదిద్ది రైతులకు సాయం చేసేందుకు ప్రయత్నిస్తుంటే బాధ్యత కలిగిన ప్రధాన ప్రతిపక్షంగా అభినందించాల్సింది పోయి అసత్యాలతో ప్రజలను మభ్య పెట్టడం ఎంత వరకు సమంజసమని మంత్రి ప్రశ్నించారు. పదేళ్లలో రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, ప్రభుత్వం నష్టపరిహారం ఇచ్చి సేకరించిన భూములకు, సాగులో లేని రాళ్ల గుట్టలకు 'రైతు బంధు' పేరిట దోచి పెట్టిన ఘనత మీకే దక్కిందంటూ ఎద్దేవా చేశారు. 201819 నుంచి 2022, 2023 వరకు రూ.25,672 కోట్ల నిధులను సాగులో లేని భూములకు చెల్లించారని పేర్కొన్నారు. ఒక్కసారి వెనక్కి తిరిగి, మీ పాలనలో రైతులు ఎంత ఇబ్బంది పడ్డారో చూసుకోవాలని శ్రీధర్ బాబు హితవు పలికారు. ముఖ్యంగా కౌలు రైతుల పరిస్థితి అత్యంత దారుణంగా ఉండేదన్నారు. వ్యవసాయం గిట్టుబాటు కాక ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబాల ఉసురు తగిలే, బీఆర్ఎస్ అధికారం కోల్పోయిందని గుర్తుంచుకోవాలన్నారు. 20142022 వరకు తెలంగాణాలో 6,121 మంది అన్నదాతలు అప్పులు తీర్చలేక ఆత్మహత్యలకు పాల్పడిన విషయాన్ని మర్చిపోతే ఎలా ఆయన ప్రశ్నించారు. నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో లెక్కల ప్రకారం ఈ బలవన్మరణాల అంకెలను



2022 లో కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో వెల్లడించిందని గుర్తు చేశారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి ప్రజా ప్రభుత్వం చేస్తున్న మంచి పనులకు మద్దతుగా నిలిచి చేసిన పాపాలను కడుక్కోవాలని బీఆర్ఎస్ నేతలకు శ్రీధర్ బాబు సూచించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అప్పుల కుప్పగా మార్చి దిగిపోయారని, అయినప్పటికీ రైతులకు ఇచ్చిన మాట మేరకు ఏక కాలంలో రూ. 21 వేల కోట్లు మాఫీ చేశామని గుర్తు చేశారు. మీడియాలో కనిపించడం మానుకుని ప్రజల మధ్యకు వెళ్లి వారు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చి పరిష్కారమయ్యేందుకు ప్రయత్నించాలని శ్రీధర్ బాబు హితవు పలికారు.

# మహిళ కమిషన్ చైర్మన్ శారదతో మలేషియా ప్రతినిధుల బృందం భేటీ

- **మహిళ కమిషన్ ఏర్పాటు, ప్రాముఖ్యత గురించి అడిగి తెలుసుకున్న ప్రతినిధుల బృందం**
- **భేటీకి హాజరైన టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్**
- **మాజీ ఎమ్మెల్సీ సంతోష్, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ విజయ్**

**హైదరాబాద్, మహా :** రాష్ట్రంలో మహిళా కమిషన్ చైర్మన్ తీరు తెన్నుల గురించి మలేషియా పారిశ్రామిక వేత్తల బృందం చైర్మెన్ నేరెళ్ల శారదతో భేటీ అయ్యింది. మంగళవారం బుద్ధ భవన్ లోని కమిషన్ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశానికి టీపీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, మాజీ ఎమ్మెల్సీ సంతోష్, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ విజయ్ తదితరులు హాజరయ్యారు. మహిళల హక్కులను పరిరక్షించడం కోసం కమిషన్ ఏర్పాటు చేయడం జరిగిందని చైర్మెన్ శారద ఈ సందర్భంగా ప్రతినిధి బృందానికి వివరించారు. సమాజంలో మహిళల పట్ల వివక్షతను తొలగించి, జెండర్ సెన్సిటైజేషన్ వంటి కార్యక్రమాలు ద్వారా మహిళా సాధికారత కోసం కృషి చేయడం జరుగుతుందని వివరించారు. మహిళల భద్రతకు ప్రస్తుత ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు.

# కేసు వెనక్కు తీసుకుంటా

## శ్రీతేజ్ తండ్రి భాస్కర్

- **శ్రీతేజ్ ఆరోగ్యం గురించి రోజూ అల్లు అర్జున్ మాట్లాడుతున్నారు**
- **బాబు ఇంకా మమ్మల్ని గుర్తుపట్టడం లేదని ఆవేదన**

**హైదరాబాద్, మహా :** సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో తీవ్రంగా గాయపడిన బాలుడు శ్రీతేజ్ తండ్రి భాస్కర్, తొక్కిసలాటపై పెట్టిన కేసు వెనక్కి తీసుకునేందుకు సిద్ధమని ప్రకటించారు. ఇవాళ ఆయన కిమ్స్ ఆసుపత్రిలో మీడియాతో మాట్లాడుతూ, శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి గురించి అల్లు అర్జున్ ప్రతిరోజు తెలుసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. శ్రీతేజ్ ఇప్పుడిప్పుడే కళ్లు తెరిచి చూస్తున్నాడని అన్నారు. అయితే ఇంకా తమను గుర్తించట్లేదని వెల్లడించారు. పుష్ప2 చిత్ర నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ వారు రూ.50 లక్షలు, ప్రతీక్ ఫౌండేషన్ నుంచి కోమటిరెడ్డి రూ.25 లక్షలు ఆర్థిక సహాయం అందించారన్నారు. పుష్ప2 నటుడు అల్లు అర్జున్ రూ. 10 లక్షలు ట్రీట్‌మెంట్ కొరకు అందించినట్లు భాస్కర్ తెలిపారు. తెలుగు సినీ పరిశ్రమ, అల్లు అర్జున్ నుంచి తమకు సానుకూల స్పందన వచ్చిందని పేర్కొన్నారు. అవసరమైతే నటుడు అల్లు అర్జున్




పై పెట్టిన కేసు వెనక్కి తీసుకునేందుకు సుముఖంగా ఉన్నట్లు శ్రీతేజ్ తండ్రి భాస్కర్ మీడియాతో మాట్లాడుతూ చెప్పారు. కిమ్స్ ఆసుపత్రి వైద్యులు బాలుడు శ్రీతేజ్‌కు మెరుగైన చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.

తొక్కిసలాట ఘటన జరిగిన రోజు అసలు ఏమైందని మీడియా అడిగిన పలు ప్రశ్నలకు భాస్కర్ సమాధానం ఇచ్చారు. ప్రస్తుతం తన కుమారుడు శ్రీ తేజ్‌కు వైద్యులు నాణ్యమైన వైద్యం అందిస్తున్నారని, కానీ కోలుకోవడానికి చాలా సమయం పడుతుందని వారు చెబుతున్నారని అన్నారు. రెండో రోజు నుంచే తనకు మీడియా మద్దతు లభించినట్లు చెప్పారు. అల్లు అర్జున్ నుంచి సానుకూల స్పందన రావడంతో కేసు వాపసు తీసుకుంటానని చెప్పినట్లు పేర్కొన్నారు. వైద్యం కోసం తమను వైద్యులు ఇప్పటి వరకైతే డబ్బులు అడగలేదని వెల్లడించారు. మేము చూసుకుంటాం మాకు ప్రభుత్వం నుంచి గైడ్‌లైన్స్ వచ్చాయని చెప్పారని తెలిపారు. ప్రస్తుతం బాలుడు శ్రీతేజ్‌ను ఐసీయూ (ఇంటెన్సివ్ కేర్ యూనిట్ ) నుంచి ప్రత్యేక రూమ్‌కు షిఫ్ట్ చేసి వెంటిలేటర్ (ఆక్సిజన్) సపోర్టు తీసేశారని తెలిపారు. డైరెక్టర్ సుకుమార్ ఫ్యామిలీ సైతం రెండు సార్లు ఆసుపత్రికి వచ్చారన్నారు.

ముందుగా థియేటర్‌లోకి నా భార్యా పిల్లలు వెళ్లారు. జనాలు చాలా ఎక్కువగా ఉండడంతో నేను లోపలికి వెళ్ళలేకపోయాను. ఆ తర్వాత తొక్కిస లాట జరిగి ఒక మహిళ చనిపోయినట్లు తెలిసింది. పోలీసులు నాకు ఫోన్ చేసి చెప్పడంతో నేను అక్కడికి వెళ్లి చూసే సరికి ఆమె నా భార్య కావడంతో షాక్‌కు గురయ్యాను. తన కొడుకు శ్రీతేజ్ కూడా అపస్మారక స్థితిలో ఉన్నాడని తెలిసి మరింత కుంగుబాటుకు గురయ్యానని డిసెంబర్ 4 వ తేదీన సంధ్య థియేటర్ వద్ద జరిగిన ఘటనకు సంబంధించిన విషయాన్ని భాస్కర్ మీడియాకు వివరించారు.

# అల్లు అర్జున్ ఎమోషనల్

- **వీడియోలు చూసి భావోద్వేగం**
- **చిక్కడపల్లి ఠాణాలో మూడుగంటలు**
- **వెంట అల్లు అరవింద్, మామ కంచర్ల**
- **న్యాయవాది సమక్షంలో విచారణ**
- **రంగంలోకి దిల్ రాజు.. వివాదాన్ని ముగించే ఛాన్స్**

**హైదరాబాద్, మహా:** సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. సినీ నటుడు అల్లు అర్జున్‌కు మరోసారి నోటీసులు జారీ చేసిన చిక్కడపల్లి పోలీసులు.. స్టేషన్‌కు పిలిపించి విచారణ చేపట్టారు. దాదాపు మూడున్నర గంటల పాటు అల్లు అర్జున్‌ను పోలీసులు విచారించారు. సంధ్య థియేటర్ ఘటనపై స్టేట్‌మెంట్ రికార్డ్ చేశారు. హైకోర్టు ఆదేశాలతోనే మంగళవారం అల్లు అర్జున్ విచారణ కొనసాగింది. థియేటర్‌లో తొక్కిసలాట ఘటనతోపాటు అతర్వాత జరిగిన పరిణామాలపై సైతం పోలీసులు విచారణ జరిపారు. కాగా పోలీసులు చూపిన వీడియోలు చూసి అల్లు అర్జున్ భావోద్వేగానికి గురయ్యారు. తనకు ఇలా జరిగిందని తెలియదని ఎమోషనల్ అయినట్లు తెలుస్తోంది.

**విచారణ కూల్ గా..**

కొన్ని ప్రశ్నల విషయంలో అల్లు అర్జున్ షాక్ అయినట్లు సమాచారం. తనకు పోలీసులు రేవతి చనిపోయిన విషయాన్ని డిసెంబర్ 4వ తేదీ రాత్రి చెప్పలేదని మీడియా సమావేశంలో అల్లు అర్జున్ చెప్పగా.. నేరుగా అల్లు అర్జున్‌కు రేవతి మరణ వార్త తెలియజేశానని చెబుతున్న ఏసీపీ రమేష్.. బన్నిని ప్రశ్నించడంతో ఆయన షాక్‌కు గురైనట్లు సమాచారం. మొదట అల్లు అర్జున్ విచారణకు హాజరుకాగానే ఎలా ఉన్నావ్ అని పలకరించిన పోలీసులు తరువాత తమ ప్రశ్నలతో బన్నిని ఉక్కిరిబిక్కిరి చేసినట్లు సమాచారం. అల్లు అర్జున్ తో పాటు లీగల్ టీమ్, అల్లు అరవింద్, చంద్రశేఖర్ రెడ్డి పోలీస్ స్టేషన్‌కు వెళ్లగా.. వాళ్లు ఒక గదిలో కూర్చోగా.. మరో ప్రత్యేక గదిలో అల్లు అర్జున్‌ను పోలీసులు విచారించారు.

**జరిగింది ఇదీ..**

ఈనెల 4న రాత్రి 9.30 ప్రాంతంలో సంధ్య థియేటర్ ప్రాంగణంలో తొక్కిసలాట జరిగింది. ఆ తొక్కిసలాటలో రేవతి అనే మహిళ కన్నుమూసింది. ఆమె



కొడుకు శ్రీతేజ్ పరిస్థితి ఇంకా విషమంగానే ఉంది. అయితే ఈ కేసుకు సంబంధించి ఇటీవల పోలీసులు ప్రెస్‌మీట్ నిర్వహించి పలు వీడియోలు బయటపెట్టారు. అయితే అంతకుముందు రోజు అల్లు అర్జున్ కూడా ప్రెస్‌మీట్ నిర్వహించి తాను చెప్పాలనుకున్నది చెప్పేశాడు. అయితే.. సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో పోలీసులు అల్లు అర్జున్‌ను మరోసారి పోలీస్ స్టేషన్‌కు పిలిపించి విచారణ చేపట్టారు. అయితే, ఏయే అంశాలపై స్టేట్‌మెంట్ రికార్డు చేశారనేది ఆసక్తికరంగా మారింది. ఇదివరకే మధ్యంతర బెయిల్‌పై ఉండటంతో జనవరి 21 వరకైతే అరెస్ట్ ఛాన్స్ లేదు. ప్రత్యేకించి బెయిల్ రూల్స్‌కు విరుద్ధంగా అల్లు అర్జున్ ప్రెస్‌మీట్ పెట్టారనేది పోలీసుల వాదన. అంతేకాదు, సంధ్య థియేటర్‌కి వెళ్లొద్దని చెప్పినా వెళ్లారని ఆధారాలను వీడియోలను బయటపెట్టారు. ఇక ప్రెస్‌మీట్‌లో అల్లు అర్జున్ చెప్పిన అంశాల ప్రాతిపదికగా ప్రశ్నలు అడిగినట్లు సమాచారం. పోలీసుల వీడియో ఆధారంగానే అల్లు అర్జున్‌పై ప్రశ్నలు సంధించనున్నట్లు తెలుస్తోంది. మొత్తానికి ఔట్‌పుట్ ఎలా ఉండబోతుందనేది ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది.

**నేరం రుజువైతే.. పదేళ్ల జైలే..**

ఇదిలా ఉంటే.. అల్లు అర్జున్‌పై పెట్టిన కేసులో కోర్టులో సాక్ష్యాలు రుజువైతే పదేళ్ల పాటు జైలు శిక్ష తప్పదని సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ అంటున్నారు. సహజంగా యాక్సిడెంట్స్ కేసుల్లో 304 ఏ అనే కేసులు పెడుతుంటారన్నారు. కానీ అల్లు అర్జున్‌పైన పోలీసులు పెట్టిన కేసులు ఏమిటంటే.. తను వస్తే భారీగా జనసందోహం రావచ్చునని, ఆ రద్దీలో ఒక వేళ ప్రమాదం జరిగితే ప్రజల ప్రాణాలు పోవచ్చునని తనకు తెలుసునని, అది తెలిసి కూడా అల్లు అర్జున్ సంధ్య థియుటర్‌కు వచ్చినట్లు ఉందని లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. మరోవైపు దిల్ రాజు రంగంలోకి దిగడంతో ఒకటి రెండు రోజుల్లో సమస్యకు ఎండ్ కార్డు పడే అవకాశముంది.

**అల్లు అర్జున్‌ను పోలీసులు అడిగిన ప్రశ్నల్లో కొన్ని ఇవేనని ప్రచారం సాగుతోంది.. అందులో కొన్ని.. ఇలా..**

- సంధ్య థియేటర్‌కు వచ్చేటప్పుడు ఎవరి అనుమతి తీసుకున్నారు?
- పోలీసులు అనుమతి ఇచ్చారని మీకు ఎవరు చెప్పారు?
- పోలీసులు అనుమతి నిరాకరించినట్లు మీకు సమాచారం ఇచ్చారా.. లేదా?
- తొక్కిసలాటలో రేవతి చనిపోయినట్లు థియేటర్‌లో ఉన్నప్పుడు తెలిసిందా? లేదా?
- మీడియా ముందు ఎవరూ చెప్పలేదని ఎందుకు చెప్పారు?
- రోడ్ షోకు అనుమతి తీసుకున్నారా? లేదా?
- అనుమతి లేకుండా రోడ్ షో ఎలా నిర్వహించారు?
- మీ కుటుంబ సభ్యులు ఎవరెవరు థియేటర్‌కు వచ్చారు? మీతో వచ్చిన బౌన్సర్లు ఏ ఏజెన్సీకి సంబంధించిన వారు? ఎంతమంది బౌన్సర్లను మీరు నియమించుకున్నారు?
- అభిమానులు, పోలీసుల మీద దాడిచేసిన బౌన్సర్లు ఎవరు? ఓ మహిళ చనిపోయిందని, మీరు థియేటర్ నుంచి వెళ్లిపోవాలని పోలీసులు చెప్పారా? లేదా? పోలీసులు చెప్పినా.. వెళ్లేందుకు ఎందుకు మొదట నిరాకరించారు?
- రేవతి చనిపోయిన విషయాన్ని మీరు మొదట ఎప్పుడు తెలుసుకున్నారు? వంటి ప్రశ్నలు అడినట్లు ప్రచారం జరుగుతోంది.

# భారత బలగాలు మణిపూర్‌లో శాంతిని నెలకొల్పలేవా?

## చైనా దురాక్రమణను అడ్డుకోలేవా?.. కేంద్రంపై నిప్పులు చెరిగిన సీఎం రేవంత్ రెడ్డి






(మొదటిపేజీ తరువాయి)

దేశంలో జరుగుతున్న అప్రకటిత యుద్ధంపై కూడా చర్చ జరగాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రవీంద్రభారతిలో మంగళవారం "నట్స్ బోల్ట్స్ ఆఫ్ వార్ అండ్ పీస్" పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. మాజీ ఎమ్మెల్సీ యాదవరెడ్డి రచించిన ఈ పుస్తకాన్నిసీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఎంపీ మల్లు రవి, మాజీ ఎంపీ వీహెచ్, ఎమ్మెల్యేలు కాలె యాదయ్య, కూనంనేని సాంబశివరావు, తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రసంగించారు. చాలా మంది సిద్ధాంతాలు చెబుతారు... కానీ పాటించే వారు మాత్రం కొద్దిమందే ఉంటారని తెలిపారు. అలాంటి వారిలో యాదవరెడ్డి ఒకరని.. ఆయన నమ్మిన సిద్ధాంతాన్ని పాటించే వ్యక్తి అని కొనియాడారు. సురవరం లాంటి నేతలు హార్డ్‌కోర్ కమ్యూనిస్టులు అయితే... జైపాల్ రెడ్డి, యాదవ రెడ్డి లాంటి నేతలు సాఫ్ట్‌కోర్ కమ్యూనిస్టులు అని గుర్తుచేశారు. దేశంలో పేదలకు అభివృద్ధి ఫలాలను అందించేందుకు వారు కాంగ్రెస్ పార్టీలో పని చేశారని ఉద్ఘాటించారు. పదవుల కోసం కాకుండా... సిద్ధాంతాల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం వారు పని చేశారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు.

**ఆ విషయంపై చర్చకు ధైర్యం లేదు..**

"2014 తర్వాత దాదాపు 2వేల నుంచి 4వేల చదరపు కి.మీ వరకు భారత భూభాగాన్ని చైనా ఆక్రమించుకుంది. ఈ విషయంపై చర్చించేందుకు కేంద్రప్రభుత్వానికి ధైర్యం లేదు.. చర్చించే వారు అసలే లేరు. మణిపూర్‌లో జరుగుతున్న మారణకాండకు కారణం అక్కడ అధునాతన ఆయుధాలు ఉండటమే. ఖనిజ సంపదను దోచుకోవడానికి కార్పొరేట్ సంస్థలు అక్కడ అంతర్యుద్ధాన్ని ప్రోత్సహిస్తున్నాయి. మన దేశంలో రెండు గిరిజన జాతులు ఎదురుపడితే అధునాతన ఆయుధాలతో ఊచకోత కోసుకునే పరిస్థితి ఏర్పడింది. భారత బలగాలు మణిపూర్‌లో శాంతిని నెలకొల్పాలేవా?... తలచుకుంటే అక్కడి ఆయుధాలను సీజ్ చేయలేరా? దేశంలో నెలకొన్న భయానక వాతావరణంపై కేంద్ర ప్రభుత్వం చర్చించాల్సిన అవసరం ఉంది.. దేశంలో జరుగుతున్న అప్రకటిత యుద్ధంపై కూడా చర్చ జరగాలి'' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## తెలంగాణ ఆవశ్యకతలో యాదవరెడ్డి కృషి

**"తెలంగాణ ఉద్యమంలోనూ యాదవరెడ్డి కృషి ఎంతో ఉంది. తెలంగాణ కోసం తెర వెనుక కృషి చేసిన వారిలో ఆయన ఒకరు. తెలంగాణ కోసం సోనియాగాంధీ చర్చించిన సమయంలో ఆయన కూడా తెలంగాణ ఆవశ్యకతను వివరించారు. తెలంగాణ బిల్లును ఆమోదించడంలో జైపాల్ రెడ్డితో పాటు యాదవ రెడ్డి తన బాధ్యత నిర్వహించారు. ముల్కీ- నాన్ ముల్కీ నుంచి, తొలిదశ, మలిదశ తెలంగాణ ఉద్యమాలు, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు వరకు సంపూర్ణ వివరాలతో ఒక పుస్తకాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉంది. భవిష్యత్ తరాలకు తెలంగాణ ఉద్యమ పరిణామ క్రమాలను వివరిస్తూ తెలంగాణ ఉద్యమం చరిత్రను పుస్తక రూపంలో తీసుకురావాలని కోరుతున్నా. ఉద్యమంలో క్రియాశీల పాత్ర పోషించిన వారి గురించి కూడా ఆ పుస్తకంలో వివరించాల్సిన అవసరం ఉంది. అలాంటి పుస్తకాన్ని ప్రజల ముందుకు తీసుకురావాలి" అని సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ పివో ప్రధాన కార్యదర్శి ఒబేదుల్లా కొత్వాల్ , ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యేలు కూనమనేని సాంబశివరావు గారు, రామ్మోహన్ రెడ్డి గారు, కాలె యాదయ్య గారు వరల్డ్ పీస్ కౌన్సిల్ అధ్యక్షుడు పల్లబ్ సేన్ గుప్తా గారితో పాటు వివిధ పార్టీలకు చెందిన ప్రతినిధులు హాజరయ్యారు.**

ABN తెలుగు
మహా పత్రిక
బుధవారం, హైదరాబాద్ | 25-12-2024 | వ్యాపార వార్తలు | BUSINESS NEWS | WWW.MAHAADAILY.COM




# హైదరాబాద్‌లో ఇండ్ల అమ్మకాలు అంతంతే..!

**హైదరాబాద్:** రియల్ ఎస్టేట్ రంగంలో సెంటిమెంట్లు చాలా సున్నితం. తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ ప్రగతిలో రియల్ ఎస్టేట్ కీలక పాత్ర పోషించనుంది. అయితే, ఈ రంగాన్ని చాలా జాగ్రత్తగా ముందుకు తీసుకెళ్లాల్సి ఉంటుంది. ప్రపంచ ఆర్థిక రంగ సంక్షోభం, కరోనా మహమ్మారి వంటి అంశాలతో దేశంలోని ప్రధాన నగరాల్లో ఇబ్బందులు తలెత్తినా హైదరాబాద్ రియల్ ఎస్టేట్ నిశ్శబ్దంగా ప్రగతి పథంలో దూసుకెళ్లింది. కానీ 2024లో పరిస్థితి చాలా విచారకరంగా మారిందని తెలుస్తోంది. ప్రముఖ రియాల్టీ కన్సల్టెన్సీ సంస్థ నైట్ ఫ్రాంక్ ఇండియా నివేదిక ప్రకారం గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది హైదరాబాద్ నగరంలో ఇండ్ల విక్రయాలు ఏడు శాతం, నెలవారీ సేల్స్ మూడు శాతం తగ్గాయని పేర్కొంది. ఏడాదిలో 12 శాతం, నెల వారీగా ఆరు శాతం ఇండ్ల రిజిస్ట్రేషన్లు తగ్గిపోయాయని వెల్లడించింది. డిమాండ్ తగ్గడంతో పలువురు బిల్డర్లు తమ ప్రాజెక్టుల భవితవ్యం పట్ల ఆందోళనతో డైలమాలో పడుతున్నారు. 2023 నవంబర్ నెలలో 6,268 ఇండ్ల రిజిస్ట్రేషన్లు జరిగితే ఈ ఏడాది 5,516 యూనిట్లకు పరిమితం అయ్యాయి. దీని ప్రకారం 12 శాతం ఇండ్ల రిజిస్ట్రేషన్లు తగ్గాయి. 2023లో ఇండ్ల విక్రయాల విలువ రూ.3,741 కోట్లయితే, ఈ ఏడాది రూ.3,495 కోట్లు మాత్రమే. అంటే ఇండ్ల విక్రయాల విలువ మూడు శాతం తగ్గింది. ఓవరాల్‌గా ఇండ్ల రిజిస్ట్రేషన్లు తగ్గినా లగ్జరీ ఇండ్ల రిజిస్ట్రేషన్లు మాత్రం పెరిగాయి. ప్రత్యేకించి హైదరాబాద్ చుట్టూ ఉన్న హైదరాబాద్, మేడ్చల్‌మల్కాజిగిరి, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాల పరిధిలో లగ్జరీ ఇండ్ల రిజిస్ట్రేషన్లు పుంజుకున్నాయి. హైదరాబాద్ నగర పరిధిలో జరిగిన ఇండ్ల రిజిస్ట్రేషన్లలో అత్యధికం రూ.50 లక్షల్లోపే. ఇటీవలి కాలంలో రూ.కోటి, అంత కంటే ఎక్కువ ధర ఇండ్ల రిజిస్ట్రేషన్లు 12 శాతం నుంచి 14 శాతానికి పెరిగాయి. ఇండ్ల కొనుగోలు దారులు అధిక విలువ గల ఇళ్ల వైపే మొగ్గుతున్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలో 42 శాతం ప్రాపర్టీ రిజిస్ట్రేషన్లు జరిగితే, రంగారెడ్డిలో 41 శాతం, హైదరాబాద్ లో 17 శాతం రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయి.

# హైటెక్ సిటీకి ఏడాది పొడవునా పోటెత్తిన పర్యాటకులు..!



**హైదరాబాద్:**

ఒడిశాలోని పూరీ, ఉత్తరప్రదేశ్ లోని వారణాసి, ఉత్తరాఖండ్ లోని హరిద్వార్ ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రాలు.. గత ఏడాది కాలంలో భక్తులు, సందర్శకులు, ఆధ్యాత్మిక వాదులు అత్యధికంగా సందర్శించిన కేంద్రాలుగా పూరీ, వారణాసి, హరిద్వార్ నిలిచాయి. ఇక తెలంగాణ రాజధాని హైదరాబాద్ నగర సందర్శనకు అత్యధిక బుకింగ్స్ నమోదయ్యాయని ఓయో 'ట్రావెలోపెడియా 2024' నివేదిక వెల్లడించింది. హైటెక్ సిటీగా హైదరాబాద్ సందర్శనకు ఏడాది పొడవునా ప్రయాణ బుకింగ్స్ నమోదయ్యాయి.

'ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా ఇండియా కొనసాగుతున్నది. భక్తుల సందర్శనలో పూరీ, వారణాసి, హరిద్వార్ ప్రధాన నగరాలుగా నిలిచాయి. ఆధ్యాత్మిక నగరాల వైపు భక్తులు, యాత్రికులు మళ్లుతున్నారు. డియోఘర్, పలని, గోవర్ధన్ వంటి పర్యాటక కేంద్రాలకు గణనీయ స్థాయిలోనే పర్యాటకులు పెరిగిపోయాయని ఓయో తన నివేదికలో తెలిపింది. హైదరాబాద్‌తోపాటు బెంగళూరు, ఢిల్లీ, కోల్ కతా నగరాలు ప్రయాణ బుకింగ్స్‌లో టాప్ ప్లేసెస్ సంపాదించుకున్నాయి. ఇక దేశంలోనే అత్యంత పాపులర్.. పర్యాటక రాష్ట్రంగా ఉత్తరప్రదేశ్ నిలిచింది. మహారాష్ట్ర నుంచి యూపీకి అత్యధిక పర్యాటకులు వచ్చారు. తర్వాతి స్థానాల్లో తెలంగాణ, కర్ణాటక నిలిచాయి.

పాట్నా, రాజమండ్రి, హుబ్లీ వంటి చిన్న పట్టణాలకు వచ్చే పర్యాటకుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. వార్షిక ప్రాతిపదికన 48 శాతం ఆయా నగరాలు, పట్టణాలకు పర్యాటకులు పెరుగుతున్నారు. ఖాళీ సమయంలో ప్రజల సందర్శనతో రాజస్థాన్ రాజధాని జైపూర్ టాప్ టూరిస్ట్ మ్యాగ్నెట్‌గా నిలిచింది. ప్రయాణికులకు ఎంతో ఇష్టమైన పర్యాటక కేంద్రాలుగా గోవా, పుదుచ్చేరి, మైసూర్ నిలిచాయి. గతంతో పోలిస్తే ముంబైకి వచ్చే సందర్శకుల సంఖ్య క్రమంగా తగ్గుతోంది. జూలై చివరి వారంలో బుకింగ్స్ భారీగా పెరిగాయి. క్విక్ గెటవేస్, లాంగ్ స్టేస్‌కు గిరాకీ పెరుగుతోంది.

# ఏపీలో బీపీసీఎల్ పెట్రో కెమికల్ రిఫైనరీ..!

కేంద్ర ప్రభుత్వ రంగ చమురు సంస్థ భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (బీపీసీఎల్) కొత్త ఆయిల్ రిఫైనరీ కం పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఎంపిక చేసింది. క్లీన్ ఎనర్జీ దిశగా భారత్ పరివర్తన చెందుతున్న ప్రస్తుత తరుణంలో బీపీసీఎల్ ఎంపిక చేసిన చివరి గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్ట్ ఇదే కానున్నది. ఆంధ్రప్రదేశ్ లోని తూర్పు కోస్తా తీర ప్రాంతంలో గ్రీన్ ఫీల్డ్ రిఫైనరీ కం పెట్రో కెమికల్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడానికి బోర్డు అనుమతి లభించిందని ఎక్స్చేంజ్ ఫైలింగ్‌లో బీపీసీఎల్ వెల్లడించింది. దీని అంచనా వ్యయం రూ.6,100 కోట్లు ఉంటుందని బీపీసీఎల్ పేర్కొంది. రిఫైనరీ ఏర్పాటు అవసరమైన భూమి గుర్తింపు స్వాధీనం, డిటైల్డ్ ఫీజబిలిటీ రిపోర్ట్, పర్యావరణ ప్రభావం, ఫ్రంట్ ఎండ్ ఇంజినీరింగ్ డిజైన్, బేసిక్ ఇంజినీరింగ్ ప్యాకేజీ, ప్రాథమిక అధ్యయనం చేపడ




తామని తెలిపింది. ఈ రిఫైనరీ సామర్థ్యం ఎంత అన్న విషయం గానీ, ఎప్పుడు ప్రాజెక్టు పూర్తవుతుందన్న విషయం గానీ బీపీసీఎల్ వెల్లడించకపోవడం గమనార్హం. న్యూ ఇంధన వెంచర్లలో భాగంగా కోర్ ఆయిల్ రిఫైనరీ అండ్ ఫ్యుయల్ రిటైలింగ్ బిజినెస్‌లోకి విస్తరించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతోంది.


# ఆకాశ ఎయిర్‌కు డీజీసీఏ షాక్.. రూ.10 లక్షల ఫైన్..!

ప్రముఖ ప్రైవేట్ ఎయిర్ లైన్స్ 'ఆకాశ ఎయిర్'కు విమానయాన నియంత్రణ సంస్థ 'డీజీసీఏ' షాక్ ఇచ్చింది. గత సెప్టెంబర్‌లో బెంగళూరు విమానాశ్రయంలో కొందరు ప్రయాణికుల బోర్డింగ్‌కు పరిహారం ఇవ్వడంలో విఫలమైంది ఆకాశ ఎయిర్. అందుకు ఆకాశ ఎయిర్ యాజమాన్యానికి డీజీసీఏ రూ.10 లక్షల జరిమాన విధించింది. కొన్ని నిబంధనలను ఉల్లంఘిస్తుందన్న ఆరోపణలపై ఆకాశ ఎయిర్ మీద డీజీసీఏ నిఘా పెట్టింది. పైలట్ల శిక్షణలో నిబంధనలు పాటించడం లేదని డీజీసీఏ ఆందోళన వ్యక్తం చేసింది. కానీ, తమపై వచ్చిన ఆరోపణలు నిరాధారం అని ఆకాశ ఎయిర్ తెలిపింది. గత సెప్టెంబర్ ఆరో తేదీన బెంగళూర్ నుంచి పుణె వెళ్లేందుకు ఏడుగురు ప్రయాణికులు టికెట్ బుక్ చేసుకున్నారు. అయితే అదే రోజు విమానంలో సాంకేతిక లోపం తలెత్తడంతో విమాన సర్వీసు మార్చారు. దరిమిలా ఏడుగురు ప్రయాణికులకు బోర్డింగ్ నిరాకరించింది ఆకాశ ఎయిర్. దీంతో సదరు ప్రయాణికులు




ఇండిగో విమానంలో షెడ్యూల్డ్ టైం కంటే గంటన్నరకు పైగా ఆలస్యంగా అంటే రాత్రి 10.40 గంటలకు పుణెకు చేరుకున్నారు. ఈ విషయమై డీజీసీఏ ప్రమాణాలకు అనుగుణంగా సదరు ప్రయాణికులకు పరిహారం చెల్లించలేదని సమాచారం. దీనిపై డీజీసీఏ నోటీసుకు స్పందించిన ఆకాశ ఎయిర్.. సదరు ప్రయాణికులకు బోర్డింగ్ నిరాకరించడాన్ని సమర్థించుకున్నది. సంబంధిత ప్రయాణికులకు పరిహారం చెల్లించాలని ఈ నెల 23న ఆకాశ ఎయిర్ యాజమాన్యాన్ని డీజీసీఏ ఆదేశించినట్లు తెలుస్తోంది. ప్రయాణికులకు పరిహారం చెల్లించనందుకు ఆకాశ ఎయిర్ మీద రూ.10 లక్షల ఫైన్ విధిస్తూ డీజీసీఏ ఆదేశాలు జారీ చేసింది.

## క్రీడా వార్తలు SPORTS NEWS



# మోకాలి గాయంపై ఆందోళన వద్దు: రోహిత్ శర్మ

**మెల్‌బోర్న్:** ఆస్ట్రేలియాతో జరిగే బాక్సింగ్ డే టెస్టు గురించి టీమిండియా జోరుగా ప్రిపరేవుతున్నది. అయితే ప్రాక్టీస్ సెషన్‌లో మోకాలికి గాయమైన అంశంపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తెలిపాడు. అయితే బ్యాటింగ్ పొజిషన్‌పై మాత్రం రోహిత్ సస్పెన్స్ పెట్టేశాడు. ఆదివారం ప్రాక్టీస్ టైంలో.. ఎంసీజీ మైదానంలో రోహిత్ గాయపడ్డాడు. బంతి అతని మోకాలికి బలంగా తగిలింది. అయితే ఆ గాయం తీవ్రంగా ఉండే అవకాశం ఉన్నట్లు ఊహాగానాలు వినిపించాయి. ఇవాళ మీడియాతో మాట్లాడుతూ.. మోకాలు బాగానే ఉన్నట్లు రోహిత్ చెప్పాడు.

ఇక కేఎల్ రాహుల్ పర్ఫార్మెన్స్ వల్ల రోహిత్ తన బ్యాటింగ్ ఆర్డర్‌పై తర్జనభర్జన పడుతున్నాడు. జైస్వాల్, రాహుల్ సెట్ కావడంతో.. చివరి రెండు టెస్టుల్లో రోహిత్ లోయర్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌కు దిగాడు. చివరి మూడ ఇన్నింగ్స్‌లో అతను కేవలం 10, 3, 6 రన్స్ మాత్రమే చేశాడు. జట్టు ఏది ఉత్తమమో అదే చేయనున్నట్లు రోహిత్ తెలిపాడు. తన బ్యాటింగ్ పొజిషన్‌ను త్యాగం చేస్తున్నట్లు రెండో టెస్టు సమయంలో రోహిత్ చెప్పిన విషయం తెలిసిందే. బ్యాటింగ్ పొజిషన్ గురించి ఆందోళన వద్దన్నాడు.

విరాట్ కోహ్లీ ఫామ్ గురించి కూడా రోహిత్ రియాక్ట్ అయ్యాడు. పెద్ద స్కోర్లు చేయలేకపోతున్న కోహ్లీ గురించి మాట్లాడుతూ.. అతను తప్పకుండా తన ఫామ్ సాధిస్తాడన్నాడు. ఆధునిక క్రికెట్‌లో కోహ్లీ ఓ మేటి బ్యాటర్ అని, మ్రాడన్‌డే క్రికెటర్లు తమ మార్గాన్ని తామే ఎంచుకుంటారని రోహిత్ బదులిచ్చాడు. పెర్త్ టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో కోహ్లీ సెంచరీ చేసినా.. ఆ తర్వాత రెండో టెస్టులో 7, 11 రన్స్ చేశాడు. బ్రిస్బేన్‌లో కేవలం 3 రన్స్ మాత్రమే స్కోర్ చేశాడు. జైస్వాల్ స్వేచ్ఛ ఆడే రీతిలో అతన్ని ఎంకరేజ్ చేస్తున్నట్లు చెప్పాడు.


ఇక ఆస్ట్రేలియా యువ బ్యాటర్ సామ్ కొంటాస్ .. బాక్సింగ్ డే టెస్టులో అరంగేట్రం చేయనున్నట్లు క్రికెట్ ఆస్ట్రేలియా ప్రకటించింది. ఇండియన్ పేసర్ మహమ్మద్ షమీని ఆసీస్‌తో జరిగే మిగితా రెండు టెస్టులకు ఎంపిక చేయలేదు.

# మనూను క్రికెటర్‌ను చేయాల్సింది

## ఖేల్‌రత్న నామినీ లిస్ట్‌లో చోటు దక్కకపోవడంపై షూటర్ తండ్రి ఆవేదన

దేశ క్రీడా రంగ ప్రతిష్ఠాత్మక అవార్డు ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న విజేతలను కేంద్రం త్వరలో ప్రకటించనుంది. అయితే, ఈ పురస్కారానికి సిఫారసు చేసిన జాబితా నిన్న బయటకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ జాబితాలో ఈ ఏడాది పారిస్‌లో జరిగిన ఒలింపిక్స్‌లో రెండు పతకాలు సాధించి చరిత్ర సృష్టించిన స్టార్ షూటర్ మనూ భాకర్ పేరు లేకపోవడం సంచలనం రేపుతోంది. ఈ అంశంలో కేంద్రంపై ప్రతిపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. అయితే, పురస్కారానికి ఇంకా తుది ప్రతిపాదనల జాబితా సిద్ధం కాలేదని, అందులో మను పేరు ఉండే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ వర్గాలు చెబుతున్నాయి. ఇదే సమయంలో ఆమె ఈ అవార్డు కోసం అసలు దరఖాస్తు చేసుకోలేదనే వార్తలు వస్తున్నాయి. కానీ మనూ ఈ అవార్డుకు దరఖాస్తు చేసిందని మర్చంట్ నేవీలో చీఫ్ ఇంజినీర్ అయిన షూటర్ తండ్రి రామ్ కిషన్ చెబుతుండడం గమనార్హం. ఈ అంశంలో రామ్‌కిషన్ తీవ్ర నిరుత్సాహానికి గురైనట్లు తెలుస్తోంది. తన కుమార్తెను షూటర్‌ను కాకుండా క్రికెటర్‌ను చేసి ఉండాల్సిందని.. అప్పుడు మనూకు మరింత గుర్తింపు వచ్చేదని వ్యాఖ్యానించారు. 'ఆమెను షూటర్‌ను చేసినందుకు చింతిస్తున్నాను. షూటర్‌కు బదులు మనూను క్రికెటర్‌ని చేసి ఉండాల్సింది. అప్పుడు తనకి అన్ని అవార్డులు, ప్రశంసలు దక్కేవి. మనూ ఒకే ఎడిషన్‌లో రెండు ఒలింపిక్ పతకాలు గెలుచుకుంది. ఇంత వరకూ ఎవరూ అలా చేయలేదు. తన కృషికి తగిన గుర్తింపు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఖేల్ రత్న అవార్డు కోసం మను ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకుంది. తన పేరును ప్రభుత్వం పరిశీలిస్తుందని భావించింది. తీరా నామినీల లిస్ట్‌లో పేరు లేకపోవడంతో మనూ తీవ్ర ఆవేదనకు లోనైంది. తాను అసలు క్రీడాకారిణి కాకుండా ఉండాల్సిందని.. ఒలింపిక్స్‌కు వెళ్లి దేశానికి పతకాలు సాధించి ఉండాల్సింది కాదంటూ నా కూతురు తీవ్ర మనోవేదనకు గురైంది. ఒకవేళ ఆమె ఈ అవార్డుకు దరఖాస్తు చేయకపోయినా, తన ఘనతను చూసి కమిటీ ప్రతిపాదించాల్సింది' అని ఆయన పేర్కొన్నారు.





# వారి వల్ల నేను బతికి ఉన్నాను

## వినోద్ కాంబ్లి


భారత మాజీ క్రికెటర్ వినోద్ కాంబ్లి ఆరోగ్యం నిలకడగానే ఉన్నట్లు తెలిసింది. ఆయన గత కొంతకాలంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో శనివారం ఆయన ఆరోగ్యం క్షీణించడంతో థానే జిల్లాలోని కల్వార్‌లో ఉన్న ఓ దవాఖానలో చేరారు. ప్రస్తుతం ఐసీయూలో ఆయనకు వైద్యులు చికిత్స అందిస్తున్నారు. మూత్రనాళాల ఇన్‌ఫెక్షన్‌తో అతడు దవాఖానలో చేరగా వైద్య పరీక్షల్లో అతడి మెదడులో రక్తం గడ్డకట్టినట్టు తేలింది. ఈ క్రమంలో తన ఆరోగ్య పరిస్థితిపై కాంబ్లి తాజాగా స్పందించారు. వైద్యుల వల్ల తాను బతికే ఉన్నానని తెలిపారు. 'ఇక్కడి డాక్టర్ల వల్ల నేను బతికి ఉన్నాను' అంటూ హాస్పిటల్ బెడ్‌పై నుంచి స్టేట్‌మెంట్ ఇచ్చారు. ప్రస్తుతం కాంబ్లి స్టేట్‌మెంట్ వీడియో వైరల్ అవుతోంది.



# బెన్ స్టోక్స్ 3 నెలలు క్రికెట్‌కు దూరం

**లండన్:** ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ గాయపడ్డాడు. అతని తొడ కండరాల్లో చీలిక వచ్చింది. దీంతో అతను మూడు నెలల పాటు క్రికెట్‌కు దూరంగా ఉండనున్నాడు. తొడకండరాలకు వచ్చే నెలలో స్టోక్స్‌కు సర్జరీ చేయనున్నారు. దీనిపై ఇంగ్లండ్ అండ్ వేల్స్ క్రికెట్ బోర్డు ఓ ప్రకటనలో తెలిపింది. హామిల్టన్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన మూడవ టెస్టు సమయంలో స్టోక్స్ గాయపడ్డాడు. ఫిబ్రవరిలో పాకిస్థాన్‌లో ప్రారంభంకానున్న చాంపియన్స్ ట్రోఫీకి ప్రకటించిన జట్టులో స్టోక్స్ కు చోటు దక్కలేదు. గతంలో కూడా కండరాల సమస్యతో స్టోక్స్ బాధపడ్డాడు. శ్రీలంకతో జరిగిన హోం సిరీస్, పాకిస్తాన్‌తో జరిగిన ఫస్ట్ టెస్టుకు అతను మిస్సయ్యాడు.

# ప్రభుత్వ లాంఛనాలతో ముగిసిన శ్యామ్ బెనెగల్ అంత్యక్రియలు



ప్రముఖ సినీ దర్శకుడు శ్యామ్ బెనెగల్ అంత్యక్రియలు ముగిశాయి. మహారాష్ట్ర రాజధాని ముంబై లోని శివాజీ పార్క్ ఎలక్ట్రిక్ క్రిమటేరియంలో రాష్ట్ర ప్రభుత్వ లాంఛనాలతో బెనెగల్ అంత్యక్రియలు నిర్వహించారు. శ్యామ్ బెనెగల్ కుటుంబసభ్యులు, బంధుమిత్రులు, అభిమానులు భారీ సంఖ్యలో అంత్యక్రియలకు హాజరయ్యారు. శ్యామ్ బెనెగల్ కిడ్నీ సంబంధ అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మరణించారు. 1934లో హైదరాబాద్ రాష్ట్రంలోని తిరుమలగిరి ప్రాంతంలో శ్యామ్ బెనెగల్ జన్మించారు. సినీ రంగానికి అందించిన సేవలకుగాను ఆయన పద్మ శ్రీ, పద్మభూషణ్, దాదా సాహెబ్ ఫాల్కే, ఏఎన్ఆర్ జాతీయ అవార్డులను అందుకున్నారు. శ్యామ్ బెనెగల్ సికింద్రాబాద్ ప్రభుత్వ కాలేజీలో డిగ్రీ చదివారు. ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఎంఏ ఎకనామిక్స్ పట్టా పొందారు. సామాజిక సమస్యలు, ఆర్థిక అసమానతలపై ఆయన సినిమాలు రూపొందించారు. ఎనిమిది సార్లు జాతీయ అవార్డులు అందుకున్నారు. శ్యామ్ బెనెగల్‌కు అంకూర్ (1974), నిషాంత్ (1975), మంతన్ (1976), భూమిక (1977), జునూన్ (1978) సినిమాలు బాగా పేరు తెచ్చిపెట్టాయి. ఆయన జబర్దస్త్ డాక్యుమెంటరీని రూపొందించారు. జాతీయ సినిమా అవార్డులలో హిందీ కేటగిరీలో శ్యామ్ బెనెగల్ ఏకంగా ఏడుసార్లు అత్యుత్తమ సినిమా అవార్డులు అందుకున్నారు.



పాపులర్ నేమ్‌తో.. ఈ సారి హిట్ పక్కా అంటున్న ఆది సాయికుమార్

# శంబాల లుక్

హిట్లు, ఫ్లాపులతో సంబంధం లేకుండా సినిమాలు చేసుకుంటూ వెళ్తున్న యాక్టర్లలో ఒకరు ఆదిసాయికుమార్. చాలా కాలంగా సరైన బ్రేక్ కోసం ఎదురుచూస్తున్న ఆది ఈ సారి మాత్రం పక్కా ప్లాన్‌తో వస్తున్నాడని తాజా సినిమా లుక్ క్లారిటీ ఇచ్చేస్తుంది. ఆది నటిస్తోన్న తాజా ప్రాజెక్ట్ శంబాల. డిసెంబర్ 23న ఆది సాయికుమార్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ శంబాల ఫస్ట్ లుక్ లాంచ్ చేశారని తెలిసిందే. మంటల మధ్యలో నుంచి సైకిల్‌పై వస్తున్న ఆది లుక్ నెట్టింట క్యూరియాసిటీ పెంచుతూ.. సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. ఏ యాడ్ ఇన్ఫినిటీ ఫేం యుగంధర్ ముని ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రంలో అర్చనా అయ్యర్ హీరోయిన్‌గా నటిస్తోంది. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై రాజశేఖర్, అన్నభీమోజు, మహిధర్ రెడ్డి భారీ బడ్జెట్‌తో తెరకెక్కిస్తున్నారు. ఇదివరకెన్నడూ టచ్ చేయనట్వంటి పాయింట్, స్టోరీతో ఈ సూపర్ న్యాచురల్ థ్రిల్లర్ రాబోతుంది. ఈ చిత్రంలో ఆది జియో సైంటిస్ట్‌గా కనిపించనున్నాడు. హాలీవుడ్ స్థాయి టెక్నికల్ వాల్యూస్‌తో.. విజువల్ ఫీస్ట్‌లా సినిమా ఉండబోతుందని ఫిలింనగర్ సర్కిల్ సమాచారం. ఈ మూవీకి శ్రీమ్ మద్దూరి సంగీతం అందిస్తున్నారు. ప్రభాస్ నటించిన కల్కి 2898 ఏడీలో శంబాల ప్రపంచం ఎంత పాపులర్ అయ్యిందో తెలిసిందే. ఇప్పుడిదే పేరుతో సినిమా చేస్తూ ఈ సారి హిట్ పక్కా అంటూనే.. సూపర్ బజ్ క్రియేట్ చేస్తున్నాడు ఆది సాయికుమార్. ఆది సాయికుమార్ శంబాల లుక్..

# సినిమాలు మానేస్తానంటున్న సుకుమార్..



పుష్ప 2 సినిమాతో ఇండియన్ బాక్సాఫీస్ రికార్డులను షేక్ చేశాడు దర్శకుడు సుకుమార్. దంగల్, బాహుబలి చిత్రాల తర్వాత అత్యధిక కలెక్షన్లు సాధించిన ఇండియన్ చిత్రంగా ఈ సినిమా నిలవడంతో పాటు హయ్యెస్ట్ గ్రాసర్‌గా నిలిచేందుకు పుష్ప 2 పరుగులు పెడుతుంది. అయితే ఈ సినిమా ఇంతటి విజయం సాధించిన సందర్భంలో సుకుమార్ తాను సినిమాలు వదిలేస్తా అని చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ తేజ్ దిగ్గజ దర్శకుడు శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న తాజా చిత్రం గేమ్ ఛేంజర్. ఈ సినిమాను అగ్ర నిర్మాత దిల్ రాజు (Dil Raju) నిర్మిస్తుండగా.. థమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 10న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. రామ్ చరణ్ - శంకర్ - దిల్ రాజు కాంబినేషన్‌లో ఈ సినిమా వస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. అయితే ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను అమెరికాలోని టెక్సాస్‌లో నిర్వహించారు మేకర్స్. ఈ వేడుకకు రామ్ చరణ్‌తో పాటు శంకర్, దిల్ రాజు, సుకుమార్ తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.అయితే ఈ వేడుకలో భాగంగా.. యాంకర్ సుమ అడిగిన ప్రశ్నకు షాక్ అయ్యే ఆన్సర్ ఇచ్చాడు సుక్కు. సుకుమార్ గారూ మీరు ఈరోజుతో ఏదైనా ఒకటి వదిలేయాలనుకుంటే ఏం వదిలేస్తారు అంటూ యాంకర్ సుమ అడిగింది. దీనికి ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా సినిమాలు అంటూ సమాధానమిస్తాడు. దీంతో సుమతో పాటు అందరూ ఒక్కసారిగా షాక్ అవుతారు. అయితే సుకుమార్ ఇలా చెప్పిన అనంతరం రామ్ చరణ్ మైక్ తీసుకొని 10 ఏళ్లుగా ఇలానే భయపెట్టిస్తున్నారండి.. అలా ఏం జరగదు అంటూ అన్నారు. దీనికి సుకుమార్ నవ్వి ఊరుకున్నారు. కాగా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

# సముద్ర తీరాన సూర్య, పూజాహెగ్డే..

## సూర్య 44 క్రిస్మస్ గిఫ్ట్ టైం ఫిక్స్



కోలీవుడ్ స్టార్ హీరో సూర్య (Suriya) కాంపౌండ్ నుంచి వరుస సినిమాలొస్తున్నాయని తెలిసిందే. వీటిలో మోస్ట్ ఎవెయిటెడ్ క్రేజీ సినిమా సూర్య 44 (Suriya 44). స్టార్ డైరెక్టర్ కార్తీక్ సుబ్బరాజు (Karthik Subbaraju) దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ చిత్రంలో పూజాహెగ్డే హీరోయిన్‌గా నటిస్తోంది. కాగా సినిమా నుంచి మూవీ లవర్స్ ఎదురుచూస్తున్న క్రేజీ వార్త రానే వచ్చింది. సూర్య 44 టైటిల్ టీజర్‌ను క్రిస్మస్ కానుకగా రేపు ఉదయం 11 గంటలకు లాంచ్ చేయనున్నట్టు ప్రకటిస్తూ ఓ లుక్ షేర్ చేశారు.

సముద్రతీరాన బెంచ్‌పై పూజాహెగ్డే కూర్చొని ఉండగా.. పక్కనే సముద్రంవైపు గులకరాళ్లు విసురుతుండటం చూడొచ్చు. క్రిస్మస్ కానుకగా గట్టిగానే ప్లాన్ చేశాడని ప్లాన్ చేశాడని తాజా లుక్ చెప్పకనే చెబుతోంది.

ఈ చిత్రానికి సంతోష్ నారాయణన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందించబోతున్నాడు. సూర్య హోం బ్యానర్ 2డీ ఎంటర్‌టైన్‌మెంట్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

ఈ మూవీలో పాపులర్ మలయాళ నటుడు జోజు జార్జ్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. పీరియాడిక్ వార్ అండ్ లవ్ బ్యాక్ డ్రాప్‌లో రాబోతున్న ఈ చిత్రానికి తిరు, 24, పేటా ఫేం సినిమాటోగ్రఫర్ డీవోపీగా వర్క్ చేస్తున్నాడు. ఈ చిత్రంలో సీనియర్ హీరోయిన్ శ్రియా శరణ్ స్పెషల్ సాంగ్ ఉండనుంది. ఈ పాటను గోవాలో వేసిన స్పెషల్ సెట్‌లో చిత్రీకరించినట్టు కోలీవుడ్ సర్కిల్ సమాచారం. యాక్షన్ ఎలిమెంట్స్‌తో సాగే ప్రేమ కథ నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రాన్ని 2025 ఏప్రిల్‌లో విడుదల చేయనున్నట్టు వార్తలు వస్తుండగా.. మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.




సయీ మంజ్రేకర్ బర్త్ డే స్పెషల్..


# హైప్ పెంచేస్తున్న నిఖిల్ ది ఇండియా హౌస్ లుక్

టాలీవుడ్ నిఖిల్ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. ఈ టాలెంటెడ్ యాక్టర్ నటిస్తున్న సినిమాల్లో ఒకటి 'ది ఇండియా హౌస్'. స్టార్ హీరో రాంచరణ్ సమర్పిస్తున్న ఈ సినిమాకు రామ్‌వంశీ కృష్ణ దర్శకత్వం వహిస్తున్నాడు. సయీ మంజ్రేకర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. చాలా రోజుల తర్వాత మేకర్స్ ఫస్ట్ లుక్ రూపంలో ఆసక్తికర అప్‌డేట్ అందించారు. సయీ మంజ్రేకర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ మూవీ నుంచి ఆమె పాత్రను పరిచయం చేశారు. సయీ మంజ్రేకర్ ఇందులో సతి పాత్రలో నటిస్తుండగా.. నీలం రంగు చీరలో తెలుగుదనం ఉట్టిపడేలా కనిపిస్తోంది. 1905 బ్యాక్‌డ్రాప్‌లో పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో లవ్, రెవల్యూషనరీ ఎలిమెంట్స్‌తో సాగే కథాంశంతో ఈ చిత్రం రాబోతుంది. ఈ మూవీలో బాలీవుడ్ దర్శకనిర్మాత అనుపమ్ ఖేర్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ మూవీని వీ మెగా పిక్చర్స్, అభిషేక్ అగర్వాల్ ఆర్ట్స్ పతాకాలపై విక్రమ్ రెడ్డి, అభిషేక్ అగర్వాల్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి మయాంక్ సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ మూవీ కర్ణాటకలోని హంపి విరూపాక్ష దేవాలయంలో పూజా కార్యక్రమాలతో మొదలు కాగా.. ఈ వీడియో ఇప్పటికే నెట్టింట చక్కర్లు కొడుతోంది. భారతీయ కథను గ్లోబల్ ఆడియెన్స్‌కు అందిస్తుండటం ఎక్జయిటింగ్‌గా ఉంది. ఈ సినిమా ప్రపంచంలో ప్రతీ ఒక్కరికీ కనెక్ట్ అవుతుందంటూ రాంచరణ్ ఇప్పటికే ట్వీట్ చేసి సినిమాపై అంచనాలు పెంచేశాడని తెలిసిందే.

# వరుణ్ ధవన్ బేబీజాన్ ఓటీటీ ప్రీమియర్ టైం వచ్చేసింది




బాలీవుడ్ యాక్టర్ వరుణ్ ధవన్ లీడ్ రోల్‌లో నటించిన చిత్రం బేబీ జాన్. Kalees డైరెక్ట్ చేసిన ఈ మూవీలో నేషనల్ అవార్డు విన్నింగ్ హీరోయిన్ కీర్తి సురేశ్, వామికా గబ్బి హీరోయిన్లుగా నటించారు. సల్మాన్ ఖాన్ గెస్ట్ రోల్‌లో మెరుబోతున్నాడు. బేబీజాన్ క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25న గ్రాండ్‌గా విడుదల కానుంది. మరి కొన్ని గంటల్లో థియేటర్లలో సందడి చేయనున్న నేపథ్యంలో ఆసక్తికర అప్‌డేట్ వచ్చేసింది.. బేబీజాన్ డిజిటల్ ప్రీమియర్ అప్‌డేట్ వచ్చేసింది. తాజా సమాచారం ప్రకారం ఈ చిత్రం పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం అమెజాన్ ప్రైమ్ వీడియోలో ప్రీమియర్ కానుంది. ఈ చిత్రం 2025 జనవరి చివరి వారంలో స్ట్రీమింగ్ కానుందని బీటౌన్ సర్కిల్ టాక్. ఈ సినిమాకు ఎస్ థమన్ సంగీతం అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని సినీ 1 స్టూడియోస్, జియో స్టూడియోస్‌తో కలిసి ప్రియాఅట్లీ సంయుక్తంగా తెరకెక్కించారు.ఈ మూవీ నుంచి లాంచ్ చేసిన Nain Matakka సాంగ్ సోషల్ మీడియాను షేక్ చేస్తుందని తెలిసిందే.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020, PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com

ANN తెలుగు

# మహా పత్రిక

09

బుధవారం, హైదరాబాద్ | 25-12-2024 | జిల్లా వార్తలు | DISTRICT NEWS | WWW.MAHAADAILY.COM

## చిలకమర్రిని వెంటాడుతున్న ప్రమాదాలు

**అంధకారంలో...జాతీయ రహదారి.. వెలగని వీధి దీపాలు.. నిత్యం ప్రమాదాలు..**
**అధికారుల పర్యవేక్షణా లోపం... కాంట్రాక్టర్ల ఇష్టారాజ్యం..**

చీకటిపడితే చాలు ప్రమాదం ఎటువైపునుండి వస్తుందోనని ఆ గ్రామ ప్రజలు రోడ్లు దాటాల్సిన పరిస్థితి. పేరుకే జాతీయ రహదారి ఒక్క వీధి లైటు కూడా వెలగని దుస్థితి.పగటిపూట అలంకారప్రాయంగా దర్శనిమిస్తూ...అధికారుల నిర్లక్ష్యధోరణికి నిదర్శనంగా రాత్రిపూట వెక్కిరిస్తున్నాయి.వీధి లైట్లను మరమ్మత్తులు చేయడంలో కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.అసలే చలికాలం దట్టమైన పొగమంచుతో పాటు కుక్కల బెడద అధికంగా ఉండడం...వీధి దీపాలు వెలగకపోవడం ఇక్కడి ప్రజలకు శాపంగా మారింది.

దేవరకొండ,మహా ; చిలకమర్రి వద్ద జాతీయ రహదారిపై ప్రయాణించాలంటే సాహసమే.. రహదారిపై ఉన్న వీధి దీపాలు వెలగకపోవడంతో నిత్యం అనేక ప్రమాదాలు చోటుచేసుకుంతున్నాయి. ప్రధానంగా జడ్చర్ల,కోదాడ రహదారిపై ఉన్నటువంటి ఈ గ్రామానికి విద్యుత్ వీధిదీపాలు కరువయ్యాయి. రాత్రి అయితే చాలు కరెంటు స్తంభాల మీద ఒక్క లైట్ వెలిగిన పరిస్థితి. దీంతో ఇక్కడ ప్రజలు అంధకారంలో మగ్గిపోతున్నామని వాపోతున్నారు...నల్గొండ జిల్లా, గుడిపల్లి మండలం, చిలకమర్రి గ్రామంలో విద్యుత్ వీధి దీపాలు వెలగక జాతీయ రహదారిపై నిత్యం ప్రమాదాలు జరిగి ఎందరో ప్రాణాలు కోల్పోయారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు నిర్మాణం చేసినప్పుడు అధికారులు...కాంట్రాక్టర్లు ఏదో ఫార్మాలిటీ ప్రకారం విద్యుత్ వీధి లైట్లు ఏర్పాటు చేశారు.కానీ ఇప్పటివరకు ఒక్కరోజు కూడా వెలగలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు...ప్రస్తుతం చలికాలం సీజన్ నేపథ్యంలో రాత్రి హైవేపై కుక్కల బెడద.... దట్టమైన పొగమంచు కమ్ముకొని ఉండటంతో నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని.... ఇంత జరుగుతున్నా అధికారులు మాత్రం కన్నెత్తి చూడటం లేదంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి.. విద్యుత్ విధి దీపాలు లేక నిత్యం డేంజర్ బెల్స్ మోగిస్తున్న జడ్చర్ల, కోదాడ రహదారిపై ఉన్నటువంటి చిలకమర్రి గ్రామంలో వీధి దీపాలు వెలిగేలా అధికారులు చొరవ చూపాలని, ప్రమాదాలు నివారించాలని, గ్రామస్తులు, వాహనదారులు కోరుతున్నారు....



## డ్రగ్స్ ఫ్రీ సెలబ్రేషన్స్ చేసుకోవాలి

**చెడు వ్యాసనాలకు దూరంగా ఉండాలి.. డ్రగ్స్ తో ఎవరైనా పట్టుపడితే కఠిన చర్యలు తప్పవు**
**తెలంగాణ యాంటీ నార్కోటిక్ డైరెక్టర్.. విద్యార్థులకు అవగాహన కార్యక్రమం**

**ఎల్బీనగర్, డిసెంబర్ 24, మహా:** రాష్ట్రంలో నార్కోటిక్ డ్రగ్స్ ను కంట్రోల్ చేయడానికి ప్రత్యేకమైన టీములను ఏర్పాటు చేశామంటూ తెలంగాణ యాంటీ నార్కోటిక్ డైరెక్టర్ సందీప్ శాండిల్య పేర్కొన్నారు. న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ లో ఎలాంటి డ్రగ్స్ లేకుండా అన్ని కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామన్నారు. మంగళవారం రాచకొండ కమీషణరేట్ పరిధి హయత్ నగర్ లోని ఓ స్కూల్ లో తెలంగాణ బెటాలియన్ ఎన్‌సీసీ ఆధ్వర్యంలో నార్కోటిక్ డ్రగ్స్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సందీప్ శాండిల్య పాల్గొని, విద్యార్థులకు డ్రగ్స్ తీసుకోవడం వలన జరిగే అనర్ధాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యూ ఇయర్ సెలబ్రేషన్ లో ఎలాంటి డ్రగ్స్ లేకుండా వేడుకలను జరుపుకునేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని తెలిపారు. రాష్ట్రంలో నార్కోటిక్ డ్రగ్స్ ను కంట్రోల్ చేయడానికి ప్రత్యేకమైన టీములను ఏర్పాటు చేశామన్నారు. అదేవిధంగా నగరంలోని



హోటల్స్, పబ్స్, రిసార్ట్స్, రెస్టారెంట్లలో ప్రత్యేకమైన స్నీఫర్ డాగ్స్ ద్వారా తనిఖీలు నిర్వహిస్తామని వెల్లడించారు. న్యూ ఇయర్ సందర్భంగా ఎలాంటి డ్రగ్స్ సప్లై కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామన్నారు. వేడుకలలో డ్రగ్స్ తో ఎవరైనా పట్టుపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. న్యూ ఇయర్ వేల డ్రగ్స్ ఫ్రీ సెలబ్రేషన్స్ చేసుకోవాలని అన్నారు. డ్రగ్స్ సేవించిన తర్వాత కూడా ఐడెంటిపై చేసేందుకు డ్రగ్స్ డిటెక్షన్స్ కిట్స్ తో గుర్తిస్తామన్నారు. చెడు వ్యాసనాలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. చట్టాలు కఠినంగా ఉన్నాయని డ్రగ్స్ జోలికి వెళ్ళి జీవితాలు నాశనం చేసుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో యాంటీ నార్కోటిక్ వింగ్ డీఎస్పీ రమేష్, డీఎస్పీ సుబ్బరామిరెడ్డి, ఇన్స్ పెక్టర్లు శ్రీనివాస్, రాంప్రసాద్, తెలంగాణ ఎన్ సీసీ థర్డ్ బెటాలియన్ లెఫ్ట్ నెంట్ కల్నల్ శరత్ తుపురాని, కల్నల్ మంజుల్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## అమిత్ షాను మంత్రి పదవి నుంచి తొలగించాలి



**బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు**

**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 24, మహా:** భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్రమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామంటూ బీఎస్పీ నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్ కు వారు వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. బీఎస్పీ అధినేత్రి మాయావతి ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా, రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బడంగ్ పేట్ మున్సిపాలిటీ బాలాపూర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నిరసన ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. అమిత్ షా వ్యాఖ్యలపై చర్య తీసుకునేలా చూడాలని కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చినట్లు పేర్కొన్నారు. అమిత్ షాను వెంటనే కేంద్ర కేబినెట్ నుంచి తొలగించాలని వారు డిమాండ్ చేశారు. ఇక ముందు ఎవరు కూడా ఇలా వ్యాఖ్యలు చేయకుండా తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్రపతిని కోరారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ అధ్యక్షులు మంద రాజు, మంచాల మండల అధ్యక్షులు నల్ల శివ కుమార్, మహిళా నాయకులు కంబాలపల్లి శాంత, మల్లన్న, రాజేంద్రనగర్ అధ్యక్షులు యాదన్న, రాజేంద్రనగర్ ప్రధాన కార్యదర్శి యాపచెట్టు యాదగిరి, షాద్నగర్ రాధాకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## అల్లు అర్జున్ బౌన్సర్ అరెస్ట్

**హైదరాబాద్, మహా:** సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో ప్రధాన నిందితుడిగా భావిస్తున్న ఆంటోనీని చిక్కడపల్లి పోలీసులు అరెస్ట్ చేశారు. తొక్కిసలాటకు ప్రధాన కారకుడు అల్లు అర్జున్ బౌన్సర్ ఆంటోనీ పోలీసులు నిర్ధారించారు.. ఇప్పటికే ఆయన పేరును ఎఫ్ ఐఆర్ లో చేర్చిన పోలీసులు మంగళవారం అతడిని అదుపులోకి తీసుకున్నారు.. ప్రస్తుతం అతడిని పోలీసులు విచారిస్తున్నారు.. వైద్య పరీక్షల అనంతరం న్యాయస్థానంలో ప్రవేశ పెట్టనున్నారు.

## ఒడిశా గవర్నర్‌గా కంభంపాటి హరిబాబు

**పలు రాష్ట్రాల గవర్నర్ల బదిలీ**

**న్యూఢిల్లీ :** దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల గవర్నర్లను కేంద్రం బదిలీ చేసింది. అలాగే వివిధ రాష్ట్రాలకు కొత్తగా గవర్నర్లను నియమించింది. మిజోరాం గవర్నర్ గా ఉన్న కంభంపాటి హరిబాబును ఒడిశా గవర్నర్‌గా బదిలీ చేసింది. ఇక ఇప్పటికే వరకు ఒడిశా గవర్నర్‌గా కొనసాగుతోన్న రఘుబర్ దాస్ రాజీనామాను కేంద్రం ఆమోదించింది. మిజోరాం కొత్త గవర్నర్‌గా జనరల్ వీకే సింగ్‌ను నియమించింది. మరోవైపు బిహార్ గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ అర్లేకర్‌ను కేరళకు బదిలీ చేసింది. అలాగే కేరళ ప్రస్తుత గవర్నర్ ఆరీఫ్ మొహమ్మద్ ఖాన్‌ను బిహార్ గవర్నర్‌గా పంపించింది. ఇంకో వైపు మణిపూర్ గవర్నర్‌గా రిటైర్డ్ ఐఏఎస్ అధికారి అజయ్ కుమార్ భల్లాను నియమించింది. ఆయన ఇటీవల వరకు కేంద్ర హోం శాఖ కార్యదర్శిగా విధులు నిర్వహించారు. ఆయన రిటైర్‌మెంట్ కావడంతో.. ఆయనను మణిపూర్ గవర్నర్‌గా నియమించింది. ఇక గవర్నర్ బదిలీలు, నియమకాలపై రాష్ట్రపతి భవన్ నుంచి మంగళవారం రాత్రి ఉత్తర్వులు వెలువడ్డాయి

## కలెక్టర్ ద్వారా భారత రాష్ట్రపతికి మెమోరాండం

**అంబేద్కర్ పై చేసిన వాక్యలను ఖండిస్తున్నాం**

**అమిత్ షా మంత్రి పదవికి రాజీనామా చేయాలి**

**అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు**

**కొంగరకలాన్ నుండి కలెక్టరేట్ వరకు నిరసన ర్యాలీ**

**రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు**



**ఇబ్రహీంపట్నం, డిసెంబర్ 24, మహా:** రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను కించపరిచేలా కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యలకు నిరసనగా కొంగర కలాన్ లో 'కాంగ్రెస్ అంబేద్కర్ సమ్మాన్ సప్తాహ్'ను నిర్వహించారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కసిరెడ్డి నారాయణరెడ్డి, వీర్లపల్లి శంకర్, జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహా రెడ్డి, మాజీ మంత్రి పుష్పలీల, రాష్ట్ర రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మల్ రెడ్డి అభిషేక్ రెడ్డి, ఏఎంసీ చైర్మన్ కంబాలపల్లి గురునాథ్ రెడ్డి, చిలుక మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మరి నిరంజన్ రెడ్డి హాజరై నిరసన ర్యాలీని చేపట్టారు. మంగళవారం ఏఐసీసీ పిలుపు మేరకు టీపీసీసీ ఆదేశాలనుసారం కొంగరకలాన్ చౌరస్తాలో రంగారెడ్డిజిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయానికి బాబాసాహెబ్ అంబేద్కర్ సమ్మాన్ మార్చ్ నిర్వహించారు. అమిత్ షా రాజీనామాను డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి ద్వారా భారత రాష్ట్రపతికి మెమోరాండం సమర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ...లోక్ సభలో 400 సీట్లు వస్తే బీజేపీ ఈపాటికే రాజ్యాంగాన్ని మార్చేసేదనీ అన్నారు. అంబేద్కర్ పై గౌరవం లేదంటే దేశంలో ఉన్న ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలపై కూడా బీజేపీకి గౌరవం లేనట్టేనని అన్నారు. దళితులకు, మిన్న వర్గాలకు రాజ్యాంగం రక్షణ కవచం, అలాంటి రక్షణ కవచాన్ని తొలగించే కుట్ర జరుగుతుందని తెలిపారు. అంబేద్కర్ ను ద్వేషించడం అంటే భారతదేశ ప్రజాస్వామ్య లౌకిక వాద భావజాలం మీద గొడ్డలి వేటు లాంటిదని అన్నారు. అంబేద్కర్ ని గౌరవించలేని అమిత్ షా వెంటనే తనమంత్రి పదవికి రాజీనామా చేయాలి డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ మరియు యావత్ భారత దేశ ప్రజలు అమిత్ షా చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల చైర్మన్లు, జిల్లా ముఖ్య నాయకులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మహిళా నాయకురాళ్లు, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, మైనార్టీ సెల్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజా ప్రతినిధులకు ఊరట

**బకాయిల విడుదలకు సిద్ధం**

రూ. 10 లక్షలలోపు నిధులకు లైన్ క్లియర్
బకాయిలపై బీఆర్ఎస్ నేతల విమర్శలు అనుచితం
డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**ఖమ్మం, డిసెంబర్ 24 , మహా:** బిల్లుల పెండింగ్ కు సంబంధించి బీఆర్ఎస్ నేతలు ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదని, ఆ సమస్యకు పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కమల్లు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ, సర్పంచులు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు వంటి స్థానిక ప్రజా ప్రతినిధులు 7122023 నాటికి చేసిన పనులకు సంబంధించి సుమారు రూ. 1300 కోట్ల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని వెల్లడించారు. ఇందులో రూ. 10 లక్షల లోపు బకాయిల విలువ రూ. 400 కోట్ల వరకు ఉంటుందని వివరించారు. సర్పంచులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి పరిశీలించామని, వీలైనంత త్వరగా రూ. 10 లక్షల లోపు బకాయిలను విడుదల చేయాలనే నిర్ణయానికి వచ్చామని తెలిపారు. స్థానిక సంస్థల్లో ప్రజాప్రతినిధులతో గత ప్రభుత్వం పనులు చేయించి, బిల్లులు విడుదల చేయకుండా వారిని ఎడారి కష్టాల్లో ముంచారని విమర్శించారు. అదేవిధంగా పెండింగ్ బిల్లులపై బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలకు ఆయన ఘాటుగా కౌంటర్ ఇచ్చారు. ప్రజా ప్రతినిధుల ఇబ్బందులకు కారణమైన బీఆర్ఎస్ నేతలు ఎలాంటి నైతిక హక్కులు లేకుండా రోడ్లపైకి వచ్చి ధర్నాలు చేస్తామనడం సమంజసం కాదన్నారు. బిల్లుల పెండింగ్ కు కారణమైన బీఆర్ఎస్ నేతలు ఎంత తక్కువ మాట్లాడితే అంత మంచిదంటూ ఆయన హితవు పలికారు.

## అక్రమ సంబంధానికి అడ్డువస్తున్నాడని భర్తను చంపించిన భార్య

**వివరాలు వెల్లడించిన డీఎస్పీ రవీందర్**


**ములుగు, మహా:** ములుగు పట్టణ శివారులో ఆదివారం జరిగిన మర్డర్ మిస్టరీని పోలీసులు ఛేదించారు. అక్రమ సంబంధానికి అడ్డువస్తున్నాడని ప్రియుడితో కలిసి భార్య భర్తను సుపారీ ఇచ్చి చంపించింది. ఈనెల 22న ములుగు శివారులోని ఓ వెంచర్ లో ఓర్సు శ్రీను (37) మృతిచెందిన విషయం తెలిసిందే. హత్యకు సంబంధించిన వివరాలను ములుగు డీఎస్పీ ఎన్. రవీందర్ మంగళవారం మీడియాకు వెల్లడించారు. పెద్దపల్లి జిల్లా గోదావరిఖనికి చెందిన ఓర్సు శ్రీను తన భార్య స్వప్నతో కలిసి హన్మకొండలో నివాసముంటున్నాడు. శ్రీను లారీ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు. అయితే మృతుని భార్య స్వప్న హసన్ పర్తి మండలం మడిపల్లికి చెందిన బుర్ర సంతోష్ అనే వ్యక్తితో అక్రమ సంబంధం పెట్టుకుంది. శ్రీను మద్యానికి బానిసై తరుచుగా వేధింపులకు గురిచేస్తున్నాడని, అదేవిధంగా అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడనే నెపంతో చంపాలని నిర్ణయించుకున్నారు. స్వప్న ప్రియుడు బుర్ర సంతోష్ కు రూ. 30వేలు సుపారీ ఇవ్వగా అతని స్నేహితులు నడికుడ మండలం కంఠాత్మకూర్ గ్రామానికి చెందిన ఆకుల అనిల్, బెల్లంకొండ చంద్రమోహన్ లతో కలిసి శ్రీనును హత్య చేసేందుకు ప్లాన్ వేసుకున్నారు. ఈనెల 21న రాత్రి 8గంటలకు మేడారం సమ్మక్క సారలమ్మలను దర్శించుకుందామని చెప్పి స్వప్న భర్త శ్రీనుతోపాటు అనిల్, చంద్రమోహన్ లు ఆటోలో బయలుదేరారు.




ప్రియుడు సంతోష్ కారులో ఆటోను ఫాలో అయ్యాడు. రాత్రి 11.30 గంటల సమయంలో ములుగుకు చేరుకున్న వారు మృతునికి మద్యం తాగించి అతనితో గొడవపడ్డారు. పెద్ద బండరాయితో తలపై కొట్టి చనిపోయాడని నిర్ధారించుకున్న తరువాత అక్కడి నుంచి పారిపోయారు. మృతుని తల్లి ఓర్సు లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదుతో జిల్లా ఎస్పీ శబరీష్ ఆదేశాల మేరకు హత్య చేసిన నిందితులను పట్టుకునేందుకు డీఎస్పీ ఎన్.రవీందర్ నేతృత్వంలో పస్రా సీఐ రవీందర్, ములుగు ఎస్సై వెంకటేశ్వర్ రావు మూడు బృందాలుగా ఏర్పడి విచారణ వేగవంతం చేశారు. దర్యాప్తులో భాగంగా ములుగు సీసీటీవీ కమాండ్ కంట్రోల్ ద్వారా నిందితులు ఉపయోగించిన వాహనాలను గుర్తించారు. ఈనెల 24న ఉదయం 9గంటలకు హత్య చేసిన మృతుని భార్య స్వప్న, ప్రియుడు సంతోష్, అనిల్, చంద్రమోహన్ లను గట్టమ్మ సమీపంలో అరెస్ట్ చేసినట్లు డీఎస్పీ వివరించారు.

## చోరీ కేసులో ఇద్దరికి రిమాండ్

**నిర్మల్ మహా :** నిర్మల్ జిల్లా కుభీర్ మండలం పార్డి(బి) గ్రామంలోని రాజరాజేశ్వర ఆలయంలో దొంగతనానికి పాల్పడ్డ ఇరువురు నిందితులను అదుపులోకి తీసుకుని రిమాండ్ కు పంపినట్లు భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్ వెల్లడించారు. నిందితులు పులి ప్రదీప్, కొడాలి వెంకటలక్ష్మి ఇరువురు రెండు సంవత్సరాలుగా సహజీవనం చేస్తున్నారు. వీరిద్దరూ కలిసి సినిమాలకు, శికార్లకు వెళ్తూ ఉండేవాళ్లు. జల్సాలకు అలవాటు పడిన వీరు సంపాదించే డబ్బులు సరిపోకపోవడంతో ఎలాగైనా సులువుగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో దొంగతనాలు చేయాలని నిశ్చయించుకున్నారు. అప్పటి నుండి వీరు దొంగతనాలు చేస్తూ ఉన్నారు. ఈ క్రమంలో వీరిద్దరూ కలిసి కుభీర్ మండలం పార్డీబి గ్రామంలో ఉన్న రాజరాజేశ్వర దేవాలయంలో దొంగతనం చేయాలని ఆలోచించి పథకం



ప్రకారం తాళం పగుల గొట్టి హుండీలోని సొమ్మును అపరించారు. మళ్లీ అదేరోజు చొండి గ్రామంలో గల దత్తసాయి టెంపుల్ లో దొంగతనానికి యత్నించారు. ఏమీ లభించకపోవడంతో బయట ఉన్న గ్యాస్ సిలిండర్ ను దొంగలించి అక్కడి నుండి మహారాష్ట్రకు పారిపోయారు. దొంగతనం చేసిన డబ్బులను జల్సాలకు వాడుకొని తిరిగి అదేరోజు మధ్యాహ్నం 02 గంటలకు భైంసా వస్తుండగా కుభీర్ గ్రామ శివారులో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిని విచారించగా నేరాలు చేసినట్టు అంగీకరించారు.

## ఇల్లు కావాలంటే పన్ను కట్టాల్సిందే..!

**సర్వే పేరుతో పన్నులు వసూలు చేస్తున్న అధికారులు**

**వివరాలు సేకరించకుండానే పేర్లు నమోదు.. పక్కదారి పడుతున్న ఇందిరమ్మ పథకం**

**ఖమ్మం , డిసెంబర్ 24 , మహా:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం పక్కదారి పడుతుంది. అర్హులైన నిరుపేదలను గుర్తించాల్సిన అధికారులు క్షేత్రస్థాయిలో ప్రజలకు తప్పుడు సంకేతాలను పంపిస్తున్నారు. ప్రధానంగా గ్రామాలలో ఇంటి పన్నులు వసూలు చేయాలని లక్ష్యంతో అధికారులు ఈ చర్యలకు పూనుకున్నారు. ఇంటి పన్ను పెండింగ్ లేకుండా మొత్తం చెల్లిస్తేనే ఇందిరమ్మ ఇంటికి అర్హులని ప్రజలని మభ్యపెట్టి బలవంతంగా పన్నులు వసూలు చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనని పక్కన పెట్టి జిల్లాలో అనేక చోట్ల అధికారులు సొంత నిబంధనలను అమలు చేస్తున్నారు. ఫలితంగా అమాయక ప్రజలు చేసేదేమీ లేక పన్ను కడితే ఇందిరమ్మ ఇల్లు వస్తుందని భావించి పూర్తిస్థాయిలో ఇంటి పన్నులు చెల్లిస్తున్నారు. ప్రజలకు పనులు చెల్లించేందుకు వెసులుబాటు లేకపోయినప్పటికీ నానా ఇబ్బందులు పడుతూ ఇంటి మీద ఆశతో పన్నులు అప్పులు చేసి మరి కడుతున్నారు. అధికారులు మాత్రం ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు తెలియజేయకుండానే ఇంటింటికి వెళ్లి రికార్డులలో పేర్లు నమోదు చేసుకుంటున్నారు. ఇంద్రమ యాప్ లో మాత్రం అధికారులకు నచ్చిన వారి పేరును నమోదు చేసుకొని ప్రభుత్వ కార్యక్రమాన్ని మామా అనిపిస్తున్నారు. ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ప్రజా పాలనలో ఇళ్ల కోసం మొత్తం 3,22,696 దరఖాస్తులు వచ్చాయి. అందులో అర్హులను గుర్తించేందుకు యాప్‌ను వాడుతున్నారు. ఇందులో భాగంగానే తొలి విడతలో సొంత స్థలం ఉన్నవారికి ప్రభుత్వం ఒక్కో నియోజకవర్గానికి 3,500 ఇళ్లకు రూ.5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తారు. ఈ క్రమంలో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి అర్హులను గుర్తించేందుకు సర్వే పేరు నమోదు సెల్‌ఫోన్లో యాప్ డౌన్‌లోడ్ చేసుకుని సర్వే చేయాల్సి ఉన్నది. అయితే చాలాచోట్ల అధికారులు మాత్రం యాప్ డౌన్లోడ్ చేసుకుని అన్ని ఇంట్లో దగ్గర వివరాలను నమోదు చేసుకోవడం లేదు. స్థానిక నేతల సహకారంతో వారికి ఇష్టం వచ్చినట్లుగా పేర్లు నమోదు చేయటం కొనసాగుతుంది. అంతేకాకుండా ఒకవైపు సర్వే చేస్తుండగా మరోవైపు ఇందిరమ్మ ఇళ్ల ప్రత్యేక యాప్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ క్రమంలో అధికారులు దరఖాస్తు చేసుకున్న వారికి డేటాను మరో మారు వారు చెప్పిన విధంగా రికార్డులలో నమోదు చేసుకుంటున్నారు. సొంత ఇంట్లో ఉంటున్నారా? అద్దె ఇంట్లో నివసిస్తున్నారా? అనే వివరాలు పొందుపరచాలి. ప్రస్తుతం నివసిస్తున్న ఇంటి ఫొటోలతో పాటు ఖాళీ స్థలం కలిగి ఉంటే వాటికి సంబంధించిన పత్రాలను యాప్లో అప్లోడ్ చేయాలి. ఖాళీ జాగా ఉందనే వివరాలు నమోదు చేశాక సంబంధిత వ్యక్తి పేరిట ఆ స్థలం ఉందా, ఇతర కుటుంబ సభ్యుల పేరిట ఉందా అన్నది పూరించాలి. డాక్యుమెంట్ వివరాలు నమోదుచేయాలి. విద్యుత్తు బిల్లు నిక్షిప్తపరచాలి. స్థలం ఫోటో, స్థలం డాక్యుమెంట్ పొందుపరచాలి. చివరగా సర్వే రిమార్క్లో ఇందిరమ్మ ఇళ్ల పథకానికి అర్హులా కాదా అన్నది రాయాలి. ఇలాంటివి చేయకుండానే ఇంటి పన్నుపైనే అధికారులు దృష్టి పెట్టారు. జిల్లా వ్యాప్తంగా సర్వే నిర్వహించే అధికారులకు సాంకేతిక సమస్యలు రావడం కుటుంబ సభ్యుల దగ్గర వేచి చూడడం వంటి అనేక సమస్యలు ఉత్పన్నమవుతున్న నేపథ్యంలో పనిలో పనిగా క్షేత్రస్థాయిలో అధికారులు ఇంటి పన్నుపై దృష్టి పెట్టారు. ఇందిరమ్మ ఇల్లు వస్తదని మభ్యపెట్టి పన్నులు వసూలు చేస్తున్న అధికారులు ప్రజలకు మంజూరైన ఇండ్ల జాబితాలో పేరు లేకపోతే పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం కాని పరిస్థితి నెలకొన్నది. అంతేకాకుండా ప్రభుత్వ లక్ష్యాన్ని కూడా అధికారులు సొంత నిర్ణయంతో, స్థానిక నేతల సలహాలతో లక్ష్యం పెడదారి పట్టి అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

## ఫోర్జరీ డాక్యుమెంట్స్ తయారు చేసి ప్లాట్ ల విక్రయాలు



**ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసిన హయత్ నగర్ పోలీసులు**

**ఎల్బీనగర్,డిసెంబర్ 24,మహా :** చాలా కాలం నుండి రిజిస్టేషన్ లు కాకుండ ఉన్న ప్లాట్లను టార్గెట్ చేసి వాటి పేరుతో ఫోర్జరీ డాక్యుమెంట్లు సృష్టించి రిజిస్ట్రేషన్లు చేస్తున్న ముగ్గురిని హయత్ నగర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. సీఐ నాగరాజు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం గ్రీన్ పార్క్ కాలనీకి చెందిన ముడవత్ దీప్లా నాయక్, నందనవనం కాలనీకీ చెందిన కితావత్ పూల్ సింగ్, అబ్దుల్లాపూర్ మెట్ కు చెందిన మాచగోని రంగయ్యలు బిరాదర్ మారుతి, స్వామి నాయక్, రమేష్ నాయక్ తో పాటు మరి కొంతమందితో కలిసి ముఠాగా ఏర్పడ్డారు. చాలాకాలంగా ఎలాంటి రిజిస్ట్రేషన్లు జరగని ప్లాట్లను గుర్తించి ఆ ఫ్లాట్ల సీసీ కాపీల ద్వారా ఒరిజినల్ డాక్యుమెంట్స్ లానే ఫోర్జరీ డాక్యుమెంట్ తయారు చేసి ఆ డాక్యుమెంట్స్ ద్వారా అమాయకులను మోసం చేసి వారికి విక్రయించి రిజిస్ట్రేషన్ లు చేస్తున్నారు .ఈ క్రమంలో రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం గండిచెరువు గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 183, 186, 187, 188, 189 లలోని చాలా కాలంగా రిజిస్ట్రేషన్ లు జరగని కొన్ని ప్లాట్లను వీరు గుర్తించారు. ఆ ప్లాట్ ల సీసీ కాపీల ద్వారా ఫోర్జరీ డాక్యుమెంట్ తయారు చేసి నకిలీ వ్యక్తుల సహాయంతో ఫోర్జరీ డాక్యుమెంట్ల ద్వారా ఉషాకిరణ్ మూవీస్ ప్రైవేట్ లిమిటెడ్, మార్గదర్శి ఫైనాన్స్ వారికి విక్రయించారు. వీరు చేస్తున్న మోసాలను గుర్తించిన ఒక ఫ్లాట్ యజమాని అయిన వాణి హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.